# క్రీస్తు యొక్క సువార్త

# THE GOSPEL OF CHRIST




JC CHOATE

జె.సి.ఛోట్

# క్రీస్తు యొక్క సువార్త

## *The Gospel of Christ*

**జె.సి. ఛోట్**

Satyavani Church Christ
P.O. Box No. 80, Kakinada, A.P.,
India - 533001

# INTRODUCTION

These lessons were originally prepared with both the individual and class situation in mind. A definite effort has been made to keep the material simple and to the point. Questions have been included to emphasize the major lessons that are to be learned.

The theme for this study book is one of great importance. The Bible teaches that there is one pure gospel but in sharp contrast to that the religious world tells us that there are many gospels. Because of this it is even more important that we study the gospel as set forth in God's word so that we may not only know the truth but that we may be on guard against error.

The gospel message of these lessons, drawn from God's word, represents good news and glad tidings. It is such because it proclaims that Christ died, was buried, and was resurrected, enabling men to obey the commands of the gospel, so that there can be salvation from sin and the hope of eternal life. In a time in which there is so much bad news, so much error, and so much destruction, it is refreshing to know that this salvation is still available in our day.

Please study these lessons with the desire to know God's will. To be sure that what is written is true, compare every statement with the New Testament itself. After careful examination, if you find that it is the truth, we would encourage you to believe it and to obey it. Then, truly you will have good news to pass on to your friends.

New Delhi
July, 1995

***J. C. Choate***
Church of Christ

# విషయసూచిక


| | | పేజీ |
|---|---|---|
| 1. | క్రీస్తు యొక్క సువార్త | 1 |
| 2. | సువార్త యొక్క వాస్తవములు | 7 |
| 3. | సువార్త యొక్క పిలుపు | 12 |
| 4. | సువార్తకు లోబడుట | 18 |
| 5. | సువార్తను వినుట | 23 |
| 6. | దేవుని యందు విశ్వాసము | 29 |
| 7. | పాపముల విషయమై మారు మనస్సు | 35 |
| 8. | క్రీస్తును ఒప్పుకొనుట | 40 |
| 9. | పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము | 46 |
| 10. | సువార్త యొక్క ఆశీర్వాదములు | 52 |
| 11. | సువార్తను ప్రకటించుట | 59 |
| 12. | యితర సువార్తలను ప్రకటించుట | 65 |
| 13. | సువార్తకు అభ్యంతరము కలుగజేయుట | 71 |

# క్రీస్తు యొక్క సువార్త

## (The Gospel of Christ)

క్రీస్తుయొక్క సువార్తను గూర్చి మనం క్రొత్త నిబంధనలో అనేకసార్లు చదువుతాము. యితరులు కూడా దానిని గూర్చి చెబుతు యుంటారు. మనమే సువార్తను గూర్చి పలుమారులు పలుకుచూ యుంటాము. గాని సువార్త అనగా యేమిటి? క్రీస్తు సువార్త అనగా యేమిటి? జవాబు కొరకు లేఖనములను వెదుకుదాం! పౌలు యిట్లు చెప్పాడు: “ఆయన యందు విశ్వాసముంచు వాడెవడును సిగ్గుపడడని లేఖనము చెప్పుచున్నది. యూదుడని గ్రీకు దేశస్థుడని భేదము లేదు; ఒక్క ప్రభువే అందరికీ ప్రభువైయుండి తనకు ప్రార్థన చేయువారందరి యెడల కృపచూపుటకు ఐశ్వర్యవంతుడై యున్నాడు. ఎందుకనగా ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయవాడెవడో వాడు రక్షింపబడును. వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేతురు? వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండా వారెట్లు విందురు! ప్రకటించువాడు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు? ఇందు విషయమై ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి యని వ్రాయబడియున్నది” (రోమా 10:11-15). ప్రాధమికంగా సువార్త అనగా మంచివార్త యని యర్థము. శుభవార్త, రక్షణ, సత్యము, వాక్యము, వాగ్ధానము మరియు నిరీక్షణ.

సువార్త క్రీస్తుయొక్క మరణ, సమాధి, పురుత్థానముల మీద ఆధారపడి యున్నది. అపొ.పౌలు కొరంథీయులకు ఇట్లు వ్రాసాడు:

మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచున్నాను. మీరుదానిని అంగీకరించితిరి. దాని యందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనేగాని, నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొని యున్న యెడల ఆ సువార్తవలననే మీరు రక్షణపొందు వారైయుందురు. నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి బొందెను. సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున లేవబడెను" (1 కొరింథీ 15:1-4).

అయితే యిది మంచి వార్త, లేక సువార్త యెట్లవుతాది? ఎట్లనగా క్రీస్తు యొక్క మరణ, సుమాధి పునరుత్థానము ద్వారా మనము రక్షింపబడి నిత్యజీవ నిరీక్షణను పొందగలము. మరల అదేపౌలు ఇట్లు చెప్పుచున్నాడు: 'సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడనుకాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడా రక్షణ కలుజేయుటకు అది దేవుని శక్తియై యున్నది. ఎందుకనిన నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాస మూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలు పరచబడుచున్నది. (రోమా 1:16-17).

మంచి వార్త వినాలని మనందరకు ఆసక్తి యుంటాది. మనకేదైన మంచి జరిగినప్పుడు ఆ వార్తను అందరితోనూ పంచుకోవాలని మనం అభిలషిస్తాము. యిది మంచిదే. క్రీస్తు వలన కలిగిన రక్షణను గూర్చిన మంచి వార్త విషయంలో కూడా మనం అట్లే స్పందించాలి. నీవు ప్రభువుకు లోబడి ఆయన కృప వలన రక్షింపబడితే దాన్ని యితరులతో పంచుకోవాలి. అందువలననే క్రీస్తు "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త

ప్రకటించుడి, నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్ష విధించబడును" యని చెప్పారు (మార్కు 16:15-16).

దేవుని సువార్తను గూర్చి కూడ లేఖనములు చెప్పుచున్నవి; పౌలు ఇట్లు వ్రాసాడు; "యేసు క్రీస్తు దాసుడును అపొస్తలుడుగా యుండుటకు పిలువబడినవాడును దేవుని సవార్తనిమిత్తము ప్రత్యేకింపబడిన వాడువైన పౌలు రోమాలో ఉన్న దేవుని ప్రియులందరికీ అనగా పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికి శుభమని చెప్పి వ్రాయునది; మన తండ్రియైన దేవుని నుండియు మన ప్రభువైన యేసు క్రీస్తు నుండియు కృపా సమాధానములు మీకు కలుగును గాక. దేవుడు తన కుమారుడును మన ప్రభువైన యేసు క్రీస్తు విషయమైన ఆ సువార్తను పరిశుద్ధ లేఖనములయందు తన ప్రవక్తల ద్వారా ముందుగా వాగ్దానము చేసెను. యేసుక్రీస్తు శరీరమును బట్టి దావీదు సంతానముగాను, మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపింపబడెను. ఈయన నామము నిమిత్తము సమస్త అన్యజనులు విశ్వాసమునకు విధేయులగునట్లు ఈయన ద్వారా మేము కృపను అపొస్తులత్వమును పొందితిమి. మీరును వారిలో ఉన్నవారై యేసుక్రీస్తు వారుగా ఉండుటకు పిలువబడియున్నారు" (రోమా 1:1-7).

అదేభావములో సువార్త దేవుని కృపయై యున్నదని పౌలు చెప్పుచున్నాడు. "అయితే దేవునికృపా సువార్తను గూర్చి సాక్ష్యమిచ్చుట యందు నా పరుగును, నేను ప్రభువైన యేసు వలన పొందిన పరచర్యను తుద ముట్టింపవలెనని నా ప్రాణమును నాకెంత మాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు" (అపొ.కా. 20:24). తండ్రికిని యేసు క్రీస్తుకును మధ్యగల ఐక్యతను ఈ లేఖన భాగములు సూచించుచున్నవి.

లోకమునకు సువార్త నందించాలని దేవుడే యేసు క్రీస్తును ఈ లోకమునకు పంపించారు. అందువలన అది దేవుని సువార్తయనిగాని, క్రీస్తు సువార్తయని గాని చెప్పవచ్చును.

దీనిని మహిమగల సువార్తయని కూడ పౌలు చెప్పుచున్నాడు. “అయినను శ్రీమంతుడగు దేవుడు నాకు అప్పగించిన ఆయన మహిమగల సువార్త ప్రకారము...” (1తిమోతి 1:11). మరల “మా సువార్త మరుగు చేయబడిన యెడల నశించుచున్న వారి విషయములోనే మరుగు చేయబడియున్నది. దేవుని స్వరూపియైన క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండునట్లు, ఈయుగ సంబంధమైన దేవత అశ్వాసుల మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను” (2 కొరంథీ 4:3-4). సువార్త మహిమా సువార్తయని చెప్పబడెను. అనగా అది పరసంబంధమైనది. నిత్యమైనది. మహిమగల దేవునిది ఏలయనగా అది దేవునినుండి క్రీస్తు ద్వారా కలిగెను.

మత్తయి, మార్కు, లూకా యోహాను సువార్తలలో రాజ్య సువార్త అనే పదము వాడబడుట చూడగలము. “యేసు వారి సమాజమందిర ములలో బోధించుచు రాజ్యసువార్త ప్రకటించుచు.... సమస్త పట్టణములు యందును గ్రామములందును సంచారము చేసెను (మత్తయి 9:35). “యోహాను చెరపట్టబడిన తరువాత యేసు కాలము సంపూర్ణమైనది. దేవుని రాజ్యము సమీపించి యున్నది; మారు మనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచూ దేవుని సువార్త ప్రకటించుచు గలిలియకు వచ్చెను” (మార్కు 1:14-15). అప్పటికింకను దేవుని రాజ్యము (సంఘము) స్థాపింపబడలేదని గమనించవలెను గాని స్థాపన అతి సమీపముగా యుండెను. తదుపరి ప్రభు యొక్క మరణము పునరుత్థానముల యనంతరము అదే సువార్తయని ప్రకటించబడెను. ఆ సువార్త యొక్క

ఆజ్ఞలకు లోబడినవారు రక్షింపబడిరి. ప్రభువు రాజ్యమైన సంఘముతో చేర్చబడిరి (అపొ.కా. 2:47).

తరువాత రక్షణ సువార్తను గూర్చి మనం చదువుదుము. ఎఫెసులో యున్న క్రైస్తవులతో పౌలు, "మీరును సత్య వాక్యమును అనగా మీ రక్షణ సువార్తను విని క్రీస్తు నందు విశ్వాసముంచి వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి"యని చెప్పాడు (ఎఫెసీ 1:13). రక్షణ యిచ్చేది సువార్తయే. రక్షణ సువార్త సంకల్పమును గూర్చి కొన్ని సార్లు మనం చెప్పుకొందుము. అదే క్రీస్తు సువార్త రక్షణ మార్గము.

తరువాత సమాధాన సువార్తను గూర్చి మనం చదువు కొందుము. సమాధాన సువార్తను ప్రకటించు వారి పాదములు యెంతో సుందరమైనవి (రోమా 10:15). మరియు పాదములకు సమాధాన సువార్తవలనైన సిద్ధమనస్సను జోడు తొడుగుకొని నిలువబడుడి"యని పౌలు హెచ్చరించుచున్నాడు (ఎఫెసీ 6:15). సువార్త శాంతిని సమాధానమును కలుగజేయును; ఆత్మ శాంతి మనశ్శాంతి, పొరుగు వారితో శాంతిని కలుగజేయును. యేసు క్రీస్తు శాంతి కాముకుడు. ఆయన అనుభవించిన శాంతిని సువార్త మనకనుగ్రహించును. అదే దేవునితో సమాధానము. నిజానికి యిదే శుభవార్త!

చివరిగా నిరీక్షణ సువార్తను గుర్చి చెప్పబడింది. "పునాదిమీద కట్టబడినవారై స్థిరముగా ఉండి మీరు విన్నట్టియు, ఆకాశము క్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్త వలన కలుగు నిరీక్షణ నుండి తొలగిపోక విశ్వాసమందు నిలచియుండిన యెడల యిది మీకు కలుగును. పౌలును నేను ఆ సువార్తకు పరిచారికుడనైతిని (కొలస్స 1:23). సువార్తకు లోబడుట వలన మనకు నిత్యజీవ నిరీక్షణ యున్నది. ఇంకోరీతిగా ఈ నిరీక్షణ కలుగదు.

దఫాదఫాలుగా పౌలు 'నా సువార్త' 'మన సువార్త' యని చెబుతూయుంటాడు. అనగా అతడును యితరులును ప్రకటించిన సువార్తను గూర్చి అతని ఉద్దేశ్యము. "ఏలయనగా దేవుని వలన ప్రేమింపబడిన సహోదరులారా, మీరు ఏర్పర్చబడిన సంగతి అనగా మా సువార్త మాటలలో గాక శక్తితోను, పరిశుద్ధాత్మతోను సంపూర్ణ నిశ్చయతతోను మీ యొద్దకు వచ్చి యున్న సంగతి మీకు తెలియును. మీ నిమిత్తము మేము ఎట్టివారమై యుంటిమో మీరెరుగుదురు" (1 థెస్స 1:5).

సువార్త లేఖనములలోని మాటలలో యున్నది. అది సూక్ష్మమైనదియేగాని శక్తివంతమైనది. అది కాలముతో పరిమితిలేని క్రీస్తువలె ఆధునికమైనది. అది రక్షించును, నిరీక్షణనిచ్చును. అది క్రీస్తు సువార్త. దేవుని సువార్త, మహిమ సువార్త. అది దీవించును. ఛాలెంజ్ చేయును, బాధ్యతనను గ్రహించును. అది నా కొరకు, నీ కొరకు, అందరికొరకు ఈయబడినది. అది నిజముగా మంచి వార్తయే!

# ౨. సువార్త యొక్క వాస్తవములు

## (The Facts of The Gospel)

యేసుక్రీస్తు చనిపోయెనని సమాధి చేయబడెనని మూడవ దినమున సమాధి నుండి సజీవునిగా తిరిగి లేచెనని లేఖనములు విపులంగా బోధించుచున్నవి. యేసు యొక్క కథనములో ఈ సంఘటనలు సువార్త యొక్క వాస్తవములు యని పిలువబడుచున్నవి. కొరింథులోనున్న సహోదరులకు వ్రాయుచు పౌలు ఈ వాస్తవములను పేర్కొన్నాడు. "మరియు సహోదరులారా నేను ప్రకటించిన సువార్తను మీకు తెలియజేయుచున్నాను. మీరు దానిని అంగీకరించితిరి దానియందే నిలిచియున్నారు.మీ విశ్వాసము వ్యర్థమైతేనే గాని నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించి యున్నానో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొని యున్నయెడల ఆ సువార్త వలననే మీరు రక్షణ పొందువారై యుందురు. నాకియ్యబడిన ఉప దేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనిన లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి బొందెను. సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ వదినమున లేపబడెను' (1 కొరింథీ 15:1-4). ఇంకొక మాటలో క్రీస్తు సువార్త ఈ వాస్తవములపై ఆధారపడియున్నది. ఇప్పుడు ఈ వాస్తవములను ఒక్కొక్క దానిని పరిశీలింతుము.

**1. క్రీస్తు యొక్క మరణము :** క్రీస్తు చనిపోయినని బైబిలు పదేపదే చెప్పుచున్నది. అయితే ఇందు విషయమై దేవుని వాక్యమునే విందము. "యేసుక్రీస్తునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన

దేవుని స్వరూపము కలిగినవాడై యుండి దేవునితో సమానంగా యుండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసుకొనెను మరియు ఆయన ఆకారమునందు మనుషుడుగా కనబడి మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను (ఫిలిప్పీ 2:5-8). దేవుని కృపవలన ఆయన ప్రతీ మనుష్యుని కొరకు మరణము అనుభవించునట్లు దూతల కంటే కొంచెము తక్కువవాడుగా చేయబడి యేసు మరణము పొందినందున మహిమాప్రభావములతో కిరీటము ధరించినవానిగా ఆయనను చూచుచున్నాము (హెబ్రీ2:9).

క్రీస్తు ఎవరికోసం చనిపోయెను? ఆయన ప్రతి మనుష్యుని కొరకు మరణము అనుభవించెనని లేఖనము చెప్పుచున్నది. ఆయన పాపుల కొరకు చనిపోయెనని లేఖనములు చెప్పుచున్నవి. "దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరుచుచున్నాడు. ఎట్లానగా మన మింకను పాపులమై ఉండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" రోమా 5:8. అయితే ఆయన పాపుల కొరకు ఎందుకు చనిపోయారు? రక్షణను నిరీక్షణను అనుగ్రహించుట కొరకు చనిపోయెను. ఆయన మనుష్యులందరూ రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానమును కలిగి ఉండవలెనని యిచ్ఛయించుచున్నాడు. (1తిమోతి2:4) "కొందరు ఆలస్యం యని ఎంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని ఎవడునూ నశింపవలెనని యిచ్ఛయింపక అందరూ మారు మనస్సు పొందవలెనని కోరుచు మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు. (2 పేతురు 3:9).

అనగా నీ కొరకు నా కొరకు ఎవరో ఒకరు చనిపోయారు. దీనిని

గూర్చి ఆలోచించుము. మనము పాపులమైనను దేవుని శత్రువులమైనను ఆయన కృపను దయను పొంద అనర్హులమైనను క్రీస్తు పరమును వీడి మనము రక్షింపబడునట్లు సిలువపై మరణించారు. (రోమా 5:6-7). ఎంత ఆశ్చర్యమో! ఆయన నిన్న నేడు రేపు వుండు వారందరికీ కొరకు చనిపోయారు. ఆయనకు మనం ఎంత కృతజ్ఞత కలిగియుండి విధేయత చూపాలో!

**2. క్రీస్తు సమాధి చేయబడెను :** "యేసుక్రీస్తు సిలువపై మరణించిన తరువాత యేసు శిష్యుడుగాయున్న అరిమతయి యోసేపు అను ధనవంతుడు సాయంకాలమైనప్పుడు పిలాతు వద్దకు వెళ్లి యేసు దేహమును తనకిమ్మని అడుగగా పిలాతు దానిని అతని కప్పగింప నాజ్ఞాపించెను. యోసేపు ఆ దేహమును తీసుకొని శుభ్రమైన నార బట్టతో చుట్టి తాను రాతిలో తొలిపించుకొనిన క్రొత్త సమాధిలో దానిని ఉంచి సమాధి ద్వారమునకు పెద్ద రాయి పొర్లించి వెళ్ళిపోయెను. మగ్దలేనే మరియయు వేరొక మరియయు అక్కడనే సమాధికి ఎదురుగా కూర్చుండిరి" (మత్తయి 27:57-61).

ప్రభు యొక్క సమాధి విషయంలో అసాధారణమైన సంగతియేది లేదు. ప్రతిరోజు మనుషులు చనిపోతారు పాతి పెట్టబడతారు. అయితే తాను చనిపోయి సమాధి చేయబడిన మూడో దినమందు తిరిగి లేచెదనని ప్రభువు వాగ్దానము చేశారు. "ఈ దేవాలయమును పడగొట్టుడి మూడు దినములలో దాని లేపుదునని" ఆయన చెప్పారు (యోహాను 2:19). ఆ సమయమందు వారాయన మాటలను గ్రహించుకోలేదు, నిజమే. అయితే ఆయన సమాధిచే యబడిన తరువాత యేమి జరిగింది? ఆయన శిష్యులు నిశ్చేష్టులై ఎటూ తోచక యుండిరి. అప్పుడేమి జరిగింది? తాను

వాగ్దానము చేసిన రీతిగా యేసు మృతులలో నుండి  సజీవునిగా తిరిగి లేచారు!

**3. క్రీస్తు యొక్క పునరుత్థానము:** క్రీస్తు చనిపోయి సమాధిలోనే ఉండిపోతే ఈ లోకం ఆయనను మరిచిపోయేది. ఆయన అందరి వలె మనుష్యుడే యని లోకము తలంచేది. అయితే యేసు భిన్నమైన వాడు. ఆయన దేవుని కుమారుడు. తాను చెప్పినట్లే ఆయన సమాధి నుండి తిరిగి లేచారు (మత్తయి 28). ఆయన పునరుత్థానము వలన రక్షణ కలిగినది. అందరూ తిరిగి లేపబడుదురనే నిర్ధారణ కలిగినది. నిత్యజీవ నిరీక్షణ కలిగినది. ప్రభువుయొక్క పునరుత్ధానమును గూర్చిన కొన్ని లేఖనములను ఇప్పుడు చూచుకొందాము. "యేసుక్రీస్తు శరీరమును బట్టి దావీదు సంతానముగాను మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశు ద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపింపబడెను" (రోమా 1:7). "ఏ విధము చేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని ఆయన మరణ విషయములో సమానానుభవము గలవాడనై ఆయనను ఆయన పునరుత్థాన బలమును యెరుగు నిమిత్తము ఆయన శ్రమలలో పాలివాడనగుట ఎట్టిదో యెరుగు నిమిత్తము సమస్తమును నష్టపరుచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను" (ఫిలిప్పీ 3:10).

"మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలిగెను." (1పేతురు 1:3). "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది. అదేదనగా శరీర మాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే" (1 పేతురు

3:21). మనము క్రీస్తుతో కూడా చనిపోయిన యెడల మృతులలో నుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోవడనియు మరణమునకు ఇకను ఆయన మీద ప్రభుత్వము లేదనియు ఎరిగి ఆయనతో కూడా జీవించుచున్నాము (రోమ 6:9). “తాను మృతులకును సజీవులకును ప్రభువై యుండుటకు ఇందు నిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల బ్రతికెను” రోమా 14:9.

క్రీస్తు చనిపోయి సమాధి చేయబడి తిరిగి లేచినందున ఆయన మన ప్రభువును రక్షకుడై ఉన్నారు. దేవుని కుడి పార్శ్వమునుండి ఆయన ఇప్పుడు పాలించుచున్నారు. మరలా వత్తునని ఆయన వాగ్దానం చేశారు (యోహాను14:1-3).

క్రీస్తు యొక్క మరణములో ఆయన రక్తము చిందింపబడెను. తత్ఫలితముగా మానవులు పాపక్షమాపణ పొందగలుగుచున్నారు (మత్తయి 26:28, ఎఫెసీ 1:7). ఒకడు క్రీస్తు సువార్త వాస్తవములకు లోబడుట ద్వారా అనగా బాప్తిస్మము పొందుట ద్వారా ఒకడు క్రీస్తు రక్తము దరికి చేరుకొనెను. అతని పాపములు క్షమింపబడును. (అపోకా 2:38; 22:16). తదుపరి పాఠములో యిది ఎట్లు సంభవించునో వివరముగా తెలుసుకొందుము.

యేసుప్రభు మృతులలో నుండి పునరుత్థానుడైనందున ఇప్పుడు ఆయన సజీవుడై యున్నాడు. ఆయనకు విధేయులైన మనమందరము ఆయనతో కూడా జీవించుచూ యేలుచున్నాము. ఆయన రాజ్యము నిత్యము నిలుచును.

# 3. సువార్త యొక్క పిలుపు

## (The Gospel Call)

రక్షణ పొందుటకు మానవులను దేవుడెట్లు పిలుచున్నారో అనే దానిపై క్రైస్తవ లోకంలో వివిధ అభిప్రాయము యున్నాయి. దేవుడు నేరుగా తమను పిలుచునని కొందరి అభిప్రాయం మరికొందరు క్రీస్తు వారికి కలలో కనబడి ఏమి చేయాలో చెబుతారని తలంచుదురు ఇంకా కొంతమంది అయితే ఏదో ఒక ప్రత్యేక అనుభవం కల్పించి దేవుడు పిలుస్తారని అభిప్రాయపడతారు. ఈ మూడు సందర్భాలలోను అది రక్షింపబడుటకు దేవుడు తమకేర్పరిచిన మార్గమని ఆయన తన ప్రత్యేక వర్తమానమును అట్లు ప్రభు తెలియజేయునని భావిస్తారు. అయితే బైబిలు అట్లు బోధించుచున్నాదా? కలలు దర్శనములు చూచుచున్నామని చెప్పుకొనే వారిని గూర్చి జాగ్రత్త!

మొదటిగా నేడు దేవుడు మాట్లాడుచున్నారా? అట్లయితే ఆయన ఎట్లు మాట్లాడుచున్నారు? హెబ్రీ 1:1-2 ఇట్లు చెప్పుచున్నది; “పూర్వకాలమందు నానా సమయములలోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాట్లాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను”. దీనిని బట్టి నేడు దేవుడు తన కుమారుని ద్వారా మాటలాడుచున్నారు. మత్తయి 17:5లో యేసు రూపాంతరము పొందినప్పుడిది సూచించబడెను. “ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు నేనానందించుచున్నాను. ఈయన మాటలను

వినుడియని" తండ్రి అయిన దేవుడు పలికారు.

**తదుపరి ప్రశ్న:** దేవుడు నేడు మానవులతో నేరుగా మాట్లాడు చున్నారా? లేదా క్రీస్తు నేడు నేరుగా మాట్లాడుచున్నారా? దిగువ లేఖనమును చదువునప్పుడు దీని జవాబు విపులీకరించబడినది "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల ఎదుట చేసెను. అవి ఈ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని యేసు దేవుని కుమారుడని మీరు నమ్మునట్లును నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యివి వ్రాయబడెను (యోహాను 20:30-31). ఇవి ఎందుకు వ్రాయబడెను? మనము నమ్మునట్లు వ్రాయబడెను. అయితే ఈ సంగతులు ఎక్కడ వ్రాయబడెను? క్రొత్త నిబంధనలో! గనుక కొత్త నిబంధనను మనము చదివిన యెడల మనం దేవుని చిత్తమును తెలుసుకొనగలము.

కాగా వినుట వలన విశ్వాసము కలుగును వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును" రోమా 10:17. ఇట్లు గాక వీరే విధంగా విశ్వాసము కలుగునా? అట్లయితే దాన్ని గురించి లేఖనములు చెప్పుటలేదు. దేవుని స్వరం విన్నామని చూచాము అని స్వీయ అనుభవము కలిగిన వారమని చెప్పుకునే వారు నేడు అనేకులున్నారు. నిజమే అయితే దేవుని వాక్యము అట్టి వారిని గూర్చి ఏమీ చెప్పుటలేదు. అందువలన మనకు ఉన్న బైబిలు ఒక్కటే, విశ్వాసము ఒక్కటే (ఎఫెసీ 4:5).

దేవుని వాక్యము వినుట ద్వారా చదువుట ద్వారా విశ్వాసము కలుగును గనుక దేవుని వాక్యము చదువుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి హెచ్చరించబడినది 2తిమో 2:18, లేఖనములను చదవాలి పరిశోధించాలి యోహాను 5:39. అందువలననే లేఖనములు దైవవేశములని పదేపదే మనకు బోధింపబడియున్నది. 2 తిమోతి 3:16-17.

తరువాత సువార్త మంటి ఘటములలో ఉంచబడియున్నదని లేఖనములు తెలియజేయుచున్నాయి. "అంధకారములో నుండి వెలుగు ప్రకాశించును గాక యని పలికిన దేవుడే తనమహిమను గూర్చిన జ్ఞానం యేసుక్రీస్తు నందు వెల్లడి పరుచుటకు మా హృదయములలో ప్రకాశించెను. గనుక మేము మమ్మును గూర్చి ప్రకటించుకొనుట లేదు. కాని క్రీస్తు యేసును గూర్చి ఆయన ప్రభువనియు మమ్మును గూర్చి యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము. ఆయినను ఆ బలాధిక్యము మా మూలమైనది గాక దేవుని దయయుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు". 2 కొరింథి 4:5-7.

అపో. పౌలు ఇక్కడ ఏమి చెప్పుచున్నాడు? ప్రభువు మంటి ఘటములైన మానవులను క్రీస్తు సువార్త ప్రకటించుటకు ఏర్పరచుకొని యున్నారని అతడు సూక్ష్మముగా చెప్పుచున్నాడు. వారిలో పౌలు ఒకడు. అపొస్తులుల కార్యములలో క్రైస్తవులుగా మార్పు చెందిన వారి సందర్భములను ఇప్పుడు గమనించుము. రక్షింపబడడానికి తాను ఏమి చేయాలో ప్రభువు అతనికి నేరుగా తెలియ జెప్పిన ఒక్క సందర్భమైన యున్నదా లేదా? యని ఆలోచించుము. అట్టిది లేనే లేదు!

అ.పో.కా. ఎనిమిదో అధ్యాయములో నపుంసకుడైన ఒక అధిపతికి సువార్త బోధించుటకు ప్రభువు దూత ఫిలిప్పును పంపెను. ఫిలిప్పు అతనికి సువార్త వెల్లడిపరిచెను. దేవుని దూతయే ఆ నపుంసకునికి నేరుగా సువార్తను ఎందుకు బోధించలేదు?

సమరయలో ఉన్న ఫిలిప్పును అతని వద్దకు ఎందుకు పంపాడు? యేలయనగా మంటి ఘటములైన మానువులను సాటి మానవులకు సువార్తను బోధించాలని యేసు ఆజ్ఞాపించారు. (మార్కు 16:15-16) మరల అ.పొ.కా 9లో పౌలుకు కనబడినప్పుడు ప్రభువా నేనేమి

చేయవలెనని అతడు అడిగినప్పుడు ప్రభువే అతనికి చెప్పలేదు గాని నీవు పట్టణమునకు వెళ్లుము. అక్కడ అతనికి తెలియజేయ బడునని జవాబిచ్చెను. తదుపరి అననీయ వచ్చి రక్షింపబడుటకు పౌలు ఏమి చేయాలో చెప్పాడు (అ.పొ.కా 22:16).

**ప్రశ్న: ప్రభువే సౌలుకు ఎందుకు చెప్పలేదు?** ఏలయనగా అది ఆయన చిత్తము కాదు. మార్పు చెందిన వారందరి సందర్భములలోను అట్లే. మానవునికి మానవుడే సువార్త బోధించాలి. అది దేవుని ఆజ్ఞ. అందువలననే రక్షణ పొందాలంటే ఏమి చేయాలో దేవుడు ఏ మానవునికి నేరుగా తెలియజేయడని మనము గ్రహించుకోగలము. ప్రభువే నేడు ఇక్కడ యున్నట్లయిన ఆయన కూడా ఏ మానవునికి చెప్పడు. లేఖనములను పరిశోధించమని ఆయన చెబుతారు. గలతీ 1:6-9. ఇంకొకమాటలో మానవుడు ఏమి చేయగలడో దానిని దేవుడు చేయరు!

సువార్తను మానవులకు మానవులే అందించాలనే దానికి ప్రాముఖ్యత ఎందుకు ఈయబడినదంటే ఈ ఆ సువార్త మంటి ఘటములలో ఉంచబడియున్నది. క్రీస్తు తన అపొస్తులలను మీరు సర్వలోకములకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్త ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధింపబడును యని చెప్పారు (మార్కు16:15-16). ఎందుకనగా ప్రభువు నామమును బట్టి (ఒప్పుకొను) ప్రార్ధన చేయు వాడెవడో వాడు రక్షింపబడును. వారు విశ్వసింపని వానికి యెట్లు ప్రార్థన చేయుదురు? వినని వానిని ఎట్లు విశ్వసించుదురు. ప్రకటించువాడు లేకుండా వారెట్లు విందురు? ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు? యని వ్రాయబడియున్నది (రోమా 10:13-15). అందుకే వాక్యమును ప్రకటింపుము. సమయమందును అసమయమందును ప్రయాసపడుము.

సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము, బుద్ధి చెప్పుము యని పౌలు తిమోతిని హెచ్చరించాడు (1 తిమోతి 4:2) దేవుడు తన చిత్తాన్ని ప్రజలకు యెట్లు తెలియబడాలో ఎంచుకొనిన మాధ్యమును నీవిప్పుడు గ్రహించుకొనగలవు. యిది చాలా సులభము.

యిది సత్యము. పౌలు థెస్సలోనికయి సహోదరులకు వ్రాయుచు మీరీలాగున రక్షింపబడి మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క మహిమను పొందవలెనని ఆయన మా సువార్త వలన మిమ్మును పిలిచెను యని చెప్పెను (2 థెస్స 2:14). థెస్సలోనికయులను సువార్త ద్వారా ప్రభువు పిలిచెను యని పౌలు చెప్పెను. అనగా పౌలు వారికి సువార్త ప్రకటించెను వారు విని దానికి లోబడిరి గనుక సువార్త ద్వారా దేవుని పిలుపును వారంగీకరించి లోబడిరి. ఇంకొక మాటలో సువార్త ద్వారా ప్రభువు వారిని పిలిచారు.

నేటి సంగతేమిటి? మన మెట్లు పిలవబడుచున్నాము? క్రైస్తవుల మైన మనము అట్లే సువార్త ద్వారా పిలువబడితివి. అనగా మనకు సువార్త ప్రకటించబడినది దానిని మనం విన్నాము, విశ్వసించాము దానికి లోబడ్డాము, ప్రభువు మనలను రక్షించారు. మనము యితరులకు సువార్త బోధించగా అదే పని పదే పదే జరుగుతాది. ప్రభువు ఒక వ్యక్తిని ఒక విధముగాను ఇంకొకరిని వేరే విధముగాను పిలువరు. సరిగదా అందరినీ సువార్త ద్వారా పిలుచుచున్నారు. అవును నేడు దేవుడు మాట్లాడుచున్నారు గాని ఆయన క్రీస్తు ద్వారా మాట్లాడు చున్నారు. క్రీస్తు మాటలాడుచున్నారు గాని ఆయన వాక్యము ద్వారా మాటలాడుచున్నారు. క్రీస్తుకు విధేయులైనవారు యితరులకు సువార్త బోధించే బాధ్యత గలవారు. ఈ రీతిగా సువార్త బోధించు వారి ద్వారా ప్రభువు పని చేయుచున్నారు (మత్తయి 11:28-30).

సువార్త బోధించుట మన ప్రాథమిక విధి. దానికి లోబడి నిశ్చయించుకొనిన వారికి అందు విషయమై తగు ఏర్పాటు చేయుట మనవిధి (మత్తయి 28:19-20). అందువలననే పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. "బాప్తిస్మమిచ్చుటకు క్రీస్తు నన్ను పంపలేదు గాని క్రీస్తు యొక్క సిలువ వ్యర్థము కాకుండునట్లు వాక్చాతుర్యము లేకుండా సువార్త ప్రకటించుటకే ఆయన నన్ను పంపెను. సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెర్రితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి అయ్యున్నది. (1 కొరింథీ 1:17-18) అతని ప్రాథమిక విధి సువార్త ప్రకటించుట. దానికి లోబడాలనుకున్న వారికి బాప్తిస్మమిచ్చుట లేక ఇప్పించుట అతని ద్వితీయ విధి!

నీవు యిది వరకు సువార్తను విన్నావా? లేనియెడల ఇప్పుడు నీవు ఆ సువార్త పిలుపును విన్నావు. క్రీస్తు యొద్దకు రమ్ము అనే పిలుపును విన్నావు. ఆయనకు లోబడుము ఆయనే నిన్ను రక్షించును!

# 4. సువార్తకు లోబడుట

## (Obedience to the Gospel)

ఒకడు సువార్తకు లోబడగలడా? అది అసాధ్యమని చెప్పేవారున్నారు. సువార్త వాస్తవములున్నవి. వాటిని గూర్చి మనం యిదివరకే తెలుసుకున్నాము. వాటిని మనం విశ్వసించాలి. తరువాత సువార్త ఇచ్చు ఆజ్ఞలు ఉన్నాయి వాటిని వచ్చే పాఠములలో నేర్చుకుందాం వాటికి మనం లోబడాలి.

మొదటిగా సువార్త వాస్తవములను మరల వక్కాణింతము. 1కొరింథి 15:1-4లో అవి లేఖనముల ప్రకారము క్రీస్తు మరణము సమాధి పునరుత్థానములని అపొ.పౌలు చెప్పాడు. వీటికి విధేయతకు సంబంధమేమిటి? చాలా సంబంధమున్నది. ఆపొ.పౌలు రోమాలో ఉన్న క్రైస్తవులకు ఇట్లు చెప్పాడు: "మీరు పాపమునకు దాసులైయుంటిరిగాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో దానికి హృదయపూర్వకముగా లోబడిన వారై పాపము నుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి. ఇందుకు దేవునికి స్తోత్రము" (రోమా 16: 17-18)

.

వారు పాపమునకు దాసులైయుంటిరని దయచేసి గమనించుము. గాని వారు నీతికి దాసులయ్యారు. ఈ మార్పు ఎట్లు సంభవించినది? వారు హృదయపూర్వకముగా ఒక ఉపదేశ క్రమమునకు లోబడిరి. ఇంకొక మాటలో వారు క్రీస్తు సువార్తకు లోబడిరి. అయితే దానిలోని వాస్తవములకు వారెట్లు లోబడగలగారు? ఇక్కడ చెప్పబడిన ఉపదేశక్రమము క్రీస్తు చనిపోయారు సమాధి చేయబడ్డారు మృతులలో నుండి తిరిగి లేచారు.

ఈ ఉపదేశ క్రమమునకు వారు లోబడ్డారు. ఇదంతాయు రోమా ఆరవ అధ్యాయములో మొదటి భాగంలో తెలియజేయబడినది.

"అలాగైనా ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలచి యుందుమా అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఎలాగు దానిలో జీవించుదుము? క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మనమందరమును ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి ఏలాగు లేవబడెనో అలాగే మనము నూతన జీవము పొందినవారమై నడుచుకొనుటట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడా పాతి పెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గలవారమైన యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యము గలవారమై యుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాప శరీరము నిరర్థకమగునట్లు మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా సిలువ వేయబడెనని ఎరుగుదుము." (రోమా 6:1-6). ఈ విధముగా వారు ఆ ఉపదేశ క్రమమునకు లోబడ్డారు.

ఇంకా ముందుకు సాగుచు సువార్త యిచ్చు ఆజ్ఞలేమిటో ఇప్పుడు తెలిసికొందము."మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్ష విధించబడును" అని ప్రభువే తన అపొస్థలులకు ఆజ్ఞపించారు (మార్కు 16:15-16). దానిని మత్తయి ఇట్లు వ్రాసాడు: "కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో

వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. యిదిగో యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ యున్నానని వారితో చెప్పెను". (మత్తయి 28 19-20). సువార్త బోధింపబడాలనే ఆజ్ఞను ప్రభువు ఇచ్చినట్లు నీవు చూడగలవు. అంతే కాదు ఆ యాజ్ఞకు ఎట్లు లోబడలో కూడా ఆయన తెలియజేశారు.

ప్రభువు ఆజ్ఞానుసారముగా అపోస్తులులు మొదట యెరూషలేములో సువార్త ప్రకటించిరి (అపో.కా.2). యేసుప్రభు దేవుని ఏకైక కుమారుడని రుజువుల ద్వారా ఆ ప్రజలకు నిరూపించిరి. ప్రజలు వారిని నమ్మి సహోదరులారా మేమేమి చేతుమని పేతురును కడమ అపోస్తలలను అడిగారు. అందుకు పేతురు మీరు మారు మనసు పొంది ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి అప్పుడు మీరు పరిశు ద్ధాత్మ అను వరమును పొందుదురు యని చెప్పెను.(అపో.కా 2 :38). మరియు అపో.కా 9 అధ్యాయములో పౌలుకు ప్రభువు కనబడినప్పుడు ప్రభువా నేనేమి చేతును యని అతడడుగగా నీవు పట్టణములోనికి వెళు ్ళము, అక్కడ తెలియజేయబడునని చెప్పారు. తదుపరి అననీయ వచ్చి నీవు లేచి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసుకొనుమని చెప్పగా పౌలు అట్లు చేసి రక్షింపబడ్డాడు (అపో.కా 22 :16).

అపో.కా8వ అధ్యాయంలో సువార్తికుడైన ఫిలిప్పు నపుంసకుడగు అధిపతికి సువార్త ప్రకటింపగా అతడు బాప్తిస్మము పొందగోరాడు. అందుకు ఫిలిప్పు నీవు పూర్ణ హృదయముతో విశ్వసించిన యెడల పొందవచ్చునని చెప్పాడు. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరు నీటిలోనికి దిగిరి, అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. వారు నీళ్ళల్లో నుండి వెడలి వచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను. నపుంసకుడు సంతోషించుచూ తన త్రోవను వెళ్లెను (అపొ.కా.8:36-39).

ఇప్పుడు సువార్త యొక్క ఆజ్ఞలేమిటి? మొదటిగా ఒకడు సువార్తను

వినవలెను. రెండవదిగా ఒకడు క్రీస్తునందు విశ్వాస ముంచవలెను. ఆయన దేవుని కుమారుడని విశ్వసించవలెను. మూడవదిగా ఒకడు తన పాపముల విషయమై మారు మనస్సు పొందవలెను. నాలుగవదిగా అతడు యేసుక్రీస్తు దేవుని కుమారుడని తన నోటితో ఒప్పుకొనవలెను. ఐదవదిగా అతడు పాపక్షమాపణ నిమిత్తము నీటిలో మునగవలెను (పాతి పెట్టబడ)వలెను.

ఒకడు సువార్త ఆజ్ఞలకు లోబడినప్పుడు తన పాపముల విషయమై మృతి చెందుతాడు అనగా అతడు సువార్తను విని ప్రభువు నందు ప్రగాఢ విశ్వాసము ఉంచి తన పాపముల విషయమై మారుమనస్సును పొందుతాడు. వాటి నుండి దూరముగా తొలగి పోతాడు తద్వారా పాపముల విషయమై మృతి చెందినట్లు అవుతాడు. ఆ మృతి తరువాత సమాధి జరగవలెను. అది నీటి సమాధి. ఫిలిప్పు నపుంసకుడు నీళ్ళలోనికి దిగగా నపుంసకుడు నీళ్ళలో ముంచబడ్డాడు. బాప్తిస్మము పొందాడు. నీటిలో పాతిపెట్టబడ్డాడు. సమాధి అనంతరం పునరుత్థానము వస్తాది.ముంచబడిన తరువాత నపుంసకుడు నీళ్ళలో నుండి వెడలి వచ్చాడు. కొలస్స 2:12, రోమా 6:4 బాప్తిస్మము ఒక సమాధియని మనకు తెలియజేయుచున్నాయి. ఈ రీతిగా ఒకడు బాప్తిస్మము పొందినప్పుడు క్రీస్తు యొక్క మరణం, సమాధి, పునరుత్థానములను చిత్రీకరించును .

యోహాను 3:3-5 లో నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించుటను గూర్చి తెలియజేయబడినది. బాప్తిస్మమునే వేరే విధముగా ఇక్కడ చెప్పబడినది. ఏలయనగా ఒకడు నీటిలో ముంచబడిన తరువాత దాని నుండి తిరిగి లేస్తాడు. అప్పటి నుండి అతడు నూతన జన్మ నొంది క్రీస్తులో నూతన సృష్టి అవుతాడు (2 కొరింథీ 5:17).

ఆజ్ఞలకు లోబడాలి. ప్రభువు యొక్క ఆజ్ఞలకు లోబడిన వారు

తప్పక దీవించబడతారు. ఒకటి మాత్రము జ్ఞాపకం ఉంచుకోవాలి అదేమనగా సువార్త ఇచ్చు ఆజ్ఞలలో దేనిని మనము ఉల్లంఘించ కూడదు. ఆజ్ఞలన్నీ ప్రాముఖ్యములే ప్రభువు ఇచ్చిన  ఆజ్ఞలన్నింటికీ లోబడిన వాడే రక్షింపబడును అట్టివారికే నిత్య జీవ నిరీక్షణ కలదు.

సువార్త అందరికీ, వయస్సు వచ్చిన వారందరూ దానికి లోబడాలి, రక్షణ పొందాలి గాని “అందరు సువార్తకు లోబడలేదు. ప్రభువా మేము తెలియజేసిన సమాచారమెవడు నమ్మెను?” యని పౌలు యెషయా ప్రవచనమును గూర్చి చెప్పెను (రోమా 10 :16). అయితే సువార్తకు విధేయులు కాని వారి సంగతేమిటి? పౌలు ఇట్లు చెప్పుచున్నాడు.“ ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడా పరలోకము నుండి అగ్ని జ్వాలలలో ప్రత్యక్షమై దేవుని యెరుగని వారికిని మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతి దండన చేయును” (2థెస్స 2:7-9). గనుక దేవుని నెరుగని వారికిని క్రీస్తు సువార్తకు లోబడని వారికిని కలిగేది  ఒక్కటే. దేవుని ప్రతి దండన ! సువార్తకు లోబడు వారందరూ రక్షింపబ డుదురని క్రీస్తు యేసు చెప్పారు.గాని విశ్వసింపని వారు, అవిధేయులు శిక్షింపబడ్తారు (మార్కు 16:16). ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యం చేయువారు తప్పించుకునే మార్గములేనే లేదు!

# 5. సువార్తను వినుట

## (Hearing the Gospel)

ఒకడేమి వినుచున్నాడో దానిని బట్టి అతని విశ్వాసము యుండును. అతడు అబద్ధాన్ని విన్నట్లయితే దానినే నమ్మే అవకాశం ఉన్నది. ముఖ్యముగా అతడు లేఖనములను పరిశోధించకపోతే అసత్య నే నమ్ముతాడు. అతడు సత్యాన్ని వింటే, అతడు సత్యాన్ని నమ్ముతాడు. అందువలననే శుద్ధమైన దేవుని వాక్యమును వినుట ప్రాముఖ్యము. "కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన వాక్యము వలన కలుగును" (రోమా10:17). వినుటను గూర్చిన ప్రాముఖ్యతను గమనించుము. దేనిని బడితే దానినే కాదు గాని దేవుని వాక్యమునే వినవలెను. తద్వారా నిజమైన విశ్వాసము జనింప చేయబడును.

ఒకని విశ్వాసము దేవుని వాక్యముపై ఆధారపడి యున్నదో లేదో అనే ప్రశ్న ఉద్భవించవచ్చును. దేవుని నామమునుపయోగించి అనేక బోధలు ప్రజలు చేయుచున్నారు. అవన్నీ బైబిలును బట్టే యున్నవని వారు చెబుతారు. అయితే వారి బోధనలు ఒకదానితో నొకటి పొసగవు. అందువలన గొప్ప గందరగోళము, విభజన ఏర్పడినది. గనుక ఒకడు ఆలకించినది సత్యమో కాదో ఎట్లు నిర్ధారించుకొనగలడు? బైబిలును వెదకుటయే దానికి శ్రేష్టమైన మార్గము. ఎవడైనా ఒక మానవుని మనం ఎంత ప్రేమించినను లేదా గౌరవించినను అతని బోధలే ఖచ్చితమని మనం ఎన్నడు తలంచరాదు. సరిగదా సత్యమునకు మూలమైన బైబులు నొద్దకు మనము వెళ్ళాలి. లేఖనములను పరిశోధించితే మనకు సత్యము బోధింపబడుచున్నదో లేదో యని తెలుసుకొనగలము.

“లేఖనముల యందు మీకు నిత్య జీవము కలదని వాటిని మీరు పరిశోధించుచున్నారు. అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవని” క్రీస్తు చెప్పారు (యోహాను 5:39). బెరయలోని ప్రజలుఘనులై యుండి ఆసక్తితో వాక్యమును అంగీకరించి పౌలును, సీలయును చెప్పిన సంగతులు అలాగున ఉన్నవో లేదో యని ప్రతి దినము లేఖనములను పరిశోధించుచువచ్చిరి యని వ్రాయబడి యున్నది (అపో.కా. 17:11). దీనిని గూర్చి ఒక్కసారి ఆలోచించుము. అపొస్తులులు బోధించినను అతడు చెప్పునది లేఖనముల ప్రకారము ఉన్నదో లేదో యని బెరయలోని వారు లేఖనములను పరిశోధించారు! పౌలు నాటి కాలము వారే అంతగా లేఖనములను పరిశోధిస్తే ఇప్పుడు మనమెంతాగా పరిశోధించుకోవాలి? అందరూ అట్లు చేస్తే మత శాఖలు ఉండవు. అబద్ధ బోధలు అస్సలే యుండవు! యువక బోధకుడైన తిమోతిని కూడా పౌలు ఇట్లు హెచ్చరించాడు: “దేవుని యెదుట యోగ్యుని గాను సత్య వాక్యమును సరిగా ఉపదేశించు వానిగాను నిన్ను నీవే దేవునికి కనబరుచుకొనుము” (2తిమోతి 2:15). అయితే దేవుని వాక్యమును ఎరుగకుండా చాలా మంది ఎందుకున్నారు? సత్యమునకు అసత్యమునకు తేడా తెలియకుండా ఉన్నారంటే వారు బైబిలును చదువుటలేదు యని అర్థము. వారు వాక్యమును చదువుటలేదు గనుక దానిని సరిగా విభజించి గ్రహించుకోలేరు. బోధకుడైన తిమోతినే పౌలు వాక్యమును పఠించుము యని హెచ్చరిస్తే మరీ నీవెంత ఎక్కువగా బైబిలును చదవాలి?

ప్రియులారా అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లి యున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి యని అపొస్తులుడైన యోహాను హెచ్చరించాడు (1 యోహాను 4:1). అప్పటికే అనేకమంది అబద్ధ

బోధకులు బయలువెళ్ళి ఉన్నారు గనుక వారు చెప్పే ప్రతీ మాటను నమ్మవద్దు అని యోహాను హెచ్చరించుచున్నాడు అయితే ఒకడు సత్యమును బోధించుచున్నాడో లేదో మన మెట్లు ఎరుగుదుము? మనము వారిని పరిశోధించాలని ఆయన చెప్పుచున్నాడు. దానినెట్లు చేయగలము? దేవుని వాక్యమునకు వారి బోధ సరిపోవుచున్నదో లేదో పరీక్షించుకోవాలి. అట్లు చేస్తే ఎవడు సత్య వాక్యమును చెప్పుచున్నాడో ఎవడు అబద్ధ బోధ చేయుచున్నాడో ఇట్టే మనం గుర్తించగలము.

ఫిలిప్పు అను సువార్తికుడు ఇతియోపియా కోశాధిపతి అయిన నపుంసకుని అతని రథములో కలిసికొనినప్పుడు ఆఘనుడు యెషయా గ్రంథమును చదువుట కనుగొనెను "అంతట ఫిలిప్పు నోరు తెరచి ఆ లేఖనమును అనుసరించి, యేసును గూర్చి అతనికిని బోధించెను" (అపొ 8:35). తత్ ఫలితముగా అతనికి హృదయంలో నిజమైన విశ్వాసముద్భవించెను. గనుక వెంటనే అతడు ప్రభువు ఆజ్ఞలకు లోబడెను. అ.పొ.కా 8:5లో ఫిలిప్పు సమరయ పట్టణమునకు వెళ్లి వారికి క్రీస్తును గూర్చియు ఆయన రాజ్యమును గూర్చియు బోధించెను. తరువాత అపొస్థులులైన పేతురు యోహాను కూడా అక్కడకు వెళ్లి వారికి సాక్షమిచ్చుచు ప్రభువు వాక్యము బోధించి యెరూషలేముకు తిరిగి వెళు ్ళచు సమరయుల అనేక గ్రామములలో సువార్త ప్రకటించుచు వచ్చిరి (అపొ.కా. 8:25). వారు దేవుని వాక్యమును బోధించుచు వచ్చిరియనే మాటను గుర్తించగోర్తాను.

సువార్తను మనము రెండు విధములుగా వినవచ్చును. మొదటిగా వాక్యమును మనకు మనమే చదువుకొనవచ్చును. అట్లు చదువుట ద్వారా క్రీస్తు పేతురు పౌలు చెప్పిన మాటలను వినవచ్చును. మరికొందరు దేవుని వాక్యమును యితరులు బోధించవచ్చును. చదువుట ద్వారా వినుట

ద్వారా విశ్వాసము కలుగును. (యోహాను 20:30-31; రోమా 10:15).

మరియు సువార్త బోధించు వారిపై గొప్ప బాధ్యత వుంచబడి యున్నది అతడు సత్య వాక్యమునే బోధించాలి. అట్లు గాక మోసపుచ్చు బోధలు చేస్తే ఫలితములు వేరుగా యుంటాయి. అందుకే పౌలు ఇట్లు హెచ్చరించాడు; "సహోదరులారా మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగచేయు వారిని కనిపెట్టి యుండుడని మిమ్మును బ్రతిమలాడు కొనుచున్నాను. వారిలో నుండి తొలగిపోవుడి. అట్టివారు మన ప్రభువైన క్రీస్తుకుకాక తమ కడుపునకే దాసులు. వారు ఇంపైన మాటల వలనను ఇచ్చకముల వలనను నిష్కపటుల మనసులను మోసపర్చుదురు" (రోమా 16:17-18).

తదుపరి వినువాడు సయితము తాను వినునది సత్యమో కాదో బేరీజు వేసుకునే బాధ్యత గలవాడై యున్నాడు. వారు లేఖనములను పరీక్షించుకోవాలి. చదువుకోలేని వారికి ఈ సమస్య తీవ్రమైనది. అప్పుడు వారేమి చేయాలి? ఇంకొకరి చేత బైబిలును వారు చదివించుకోవాలి. ఒకడు సత్యాన్ని గ్రహించుకోవాలన్నప్పుడు దానిని కనుగొనే మార్గమున్నది.

అందరూ సువార్తను వినాలి. అది చాలా ప్రాముఖ్యము. మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడియని ప్రభువు అపొస్తలల నాజ్ఞాపించారు (మార్కు 16:15). మరియు వారు సర్వ జనాంగములకు సువార్తను బోధించాలి (మత్తయి 28:19). ఎందువలన? తద్వారా మానవజాతి అంతయు సువార్తను వింటారు, విశ్వసిస్తారు, దానికి లోబడతారు. నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగి యుండుము. వీటిలో నిలకడగా యుండుము. నీవీలాగు చేసి నిన్నును నీ బోధను విను వారిని రక్షించుకొందువు యని అందుకే పౌలు

తిమోతిని హెచ్చరించాడు. (1 తిమోతి 4:16). ఒకడు వినట ద్వారా ఎట్లు రక్షింపబడగలడు? ఏలయనగా వినుట ద్వారా విశ్వాసము కలుగుతాది. వినిన తరువాత విశ్వసించి ఒకడు సువార్తకు లోబడతాడు. అట్టి విధేయత వలన రక్షింపబడతాడు, పౌలు చెప్పుచున్నది సరిగ్గా ఇదే.

అపొస్తులుల కార్యముల గ్రంథములో మార్పు చెందిన వారి సందర్భములను నీవు చదివిన యెడల ప్రతి సందర్భములో సువార్తను బోధించిన వాడొక్కడున్నాడు. అతని పని ఏమిటి? రక్షింపబడ గోరుచున్న వారికి సువార్తను బోధించుటయే. గనుక వారు సువార్తను విన్నప్పుడు విశ్వసించారు, దానికి లోబడ్డారు, రక్షింపబడ్డారు. అయితే దేవుని వాక్యమును వినే తరుణము వారికి లభించకపోతే? వారు రక్షింపబడ లేరు ఏలయనగా వినుట ద్వారా గాని చదువుట ద్వారా గాని విశ్వాసము కలుగును. విశ్వాసము లేకుంటే దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యం (హెబ్రీ 11:6).

దేవుడు తన కుమారుడైన యేసును గూర్చి యిదిగో ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు నేనానందించుచున్నాను ఈయన మాటలు వినుడి యని చెప్పారు. (మత్తయి 17:5). దేవుడు తన కుమారుని ద్వారా, కుమారుడు వాక్యము ద్వారా నేడు మనతో మాట్లాడుచున్నారు (హెబ్రీ 1:1–2; యోహాను 1:1–2). గనుక మనలను రక్షించుటకు వచ్చిన క్రీస్తు మాటలకు లోబడుట మనకు చాలా ప్రాముఖ్యము.

చివరిగా యాకోబు ఇట్లు చెప్పుచున్నాడు: “మీరు విను వారు మాత్రమై యుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండా వాక్య ప్రకారము ప్రవర్తించువారునై యుండుడి” (యాకోబు 1:22). దేవుని వాక్యము వినుట చాలా ప్రాముఖ్యము. వినిన తరువాత అక్కడే ఉండిపోతే

నశించిపోవుదురు. సత్య వాక్యమునకు మనము లోబడితేనే గాని సత్యము మనలను రక్షించదు. అందువలననే వినడమే కాదు దాని ప్రకారము ప్రవర్తించాలని హెచ్చరిక చేబడినది. దీనిని అందరము జ్ఞాపక ముంచుకొంటే మంచిది.

# ౬. దేవుని యందు విశ్వాసము

## (Faith in God)

"విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూప మును అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది" యని హెబ్రీ పత్రిక లేఖకుడు తెలియజేయుచున్నాడు (హెబ్రీ 11:1). విశ్వాసము అనగా నమ్మిక, అంగీకరింపబడుట యని కూడా చెప్పుకోవచ్చును. అది విధేయతను చూపించును. ఇట్టి పునాది పైననే ఒకడు క్రైస్తవుడగును విశ్వాసము వలననే ఒకడు క్రైస్తవుడుగా నిలుచును.

అయితే విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు తన్ను వెదకు వారికి ఫలమును దయచేయు వాడనియు నమ్మవలెను గదా యని మరలా ఆ లేఖకుడు చెప్పుచున్నాడు (హెబ్రీ 11:6). దేవుని యందు విశ్వాసముంచుటలో రెండు సంగతులు ఉన్నాయని దయచేసి గమనించుము. మొదటిగా దేవుడు దేవుడున్నాడని నమ్మవలెను. రెండవదిగా ఆయనను వెధకు వారికి ఫలముల నిచ్చువాడని నమ్మాలి, ఒకని విశ్వాసము ఈ విషయాల్లో లోపించిన యెడల అతని విశ్వాసమెట్లు అంగీకరింపబడతాది?

మన చుట్టూ ఉన్న సంగతులను పరిశీలించుచుండగా పరలోకమందొక దేవుడున్నాడని నమ్మకుండా ఎట్లుండగలము? ఆకాశము, భూమి, చెట్లు జంతువులు మానవులు వీటన్నింటినీ చూస్తూ దేవుని యందు విశ్వాసముంచగలము. ఇవన్నీ ఒక సృష్టికర్తను సూచించుచున్నాయి.

మిగతా సంగతులన్నీ దేవుని సూచించుచు చున్నాయి. ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచుర పరచుచున్నది (కీర్తన 19:1). బుద్ధిహీనుడు మాత్రమే దేవుడు లేడని చెబుతాడు (కీర్తన 14:1).

అయితే దేవుడున్నాడని నమ్మితే సరిపోదు. యేసుక్రీస్తు ఆయన కుమారుడైయున్నాడని కూడా మనము విశ్వసించాలి. మీ హృదయములను కలవరపడనీయకుడి దేవుని యందు విశ్వాస ముంచుచున్నారు నాయందును విశ్వాసముంచుడి యని క్రీస్తు చెప్పియున్నారు (యోహాను 14:1). ఇదే సంగతిని బోధించు అనేక వచనములు ఉన్నాయి. దేవుడు లోకముకెంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు (యోహాను 3:16-17). అంతట యేసు బిగ్గరగా ఇట్లనెను, నాయందు విశ్వాసముంచువాడు నాయందు కాదు నన్ను పంపినవాని యందే విశ్వాసముంచు చున్నాడు (యోహాను 12:44).

యేసు నందు విశ్వాసము ఉంచని వారి సంగతేమి? యిట్టి వారిని గూర్చి కూడా లేఖనములు చెప్పుచున్నవి: యేసుక్రీస్తు ఇట్లనెను. ఆయన యందు విశ్వాసముంచు వానికి తీర్పు తీర్చబడదు, విశ్వసింపనివాడు దేవుని అద్వితీయ కుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకుమునుపే తీర్పు తీర్చబడెను (యోహాను 3:18). కుమారుని యందు విశ్వాసముంచువాడే నిత్యజీవము కలవాడు కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూపడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలచి యుండును (యోహాను 3:36). కాగా మీ పాపములలోనే యుండి

మీరు చనిపోవుదురని మీతో చెప్పితిని. నేను ఆయనని మీరు విశ్వసింపనియెడల మీరు మీ పాపములలోనే చనిపోవుదురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని క్రీస్తు పలికెను (యోహాను 8:24).

అయితే దేవునిని యేసుక్రీస్తు దేవుని కుమారుడని మనం ఎంత మట్టుకు విశ్వసించాలి? మనసులో ఆయనను అంగీకరిస్తే సరిపోవునా? మన విశ్వాసాన్ని కనపరచాలని బైబిలు చెప్పుచున్నది. నేను చెప్పు మాటలు ప్రకారము మీరు చేయక ప్రభువా! ప్రభువా! యని నన్ను పిలుచుట ఎందుకు? యని ప్రభువు అడిగారు. మరల ప్రభువా ప్రభువా యని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకమందు చేరడు కాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి ప్రభువా ప్రభువా మేము మీ నామమున ప్రవచింప లేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? యని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను అక్రమము చేయు వారలారా నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును (మత్తయి 7:21–23). ఈ ప్రజలు భక్తిపరులు విశ్వాసులు మరియు భక్తిపరమైన పనులు చేయుచున్నారు. అయితే తేడా ఎక్కడ యున్నది? వారు పరలోకమందున్న తండ్రి చిత్త ప్రకారము చేయుట లేదు.

ప్రభువు చెప్పుచున్న క్రియలనే ఆయన చిత్త ప్రకారము మనము చేయాలి. అది నిజమైన విశ్వాసము. అయితే విశ్వాసము ఒక్కటే సరిపోదు. అట్టిదిమృతమైనది. విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును (యాకోబు 2:17). మనుష్యుడు విశ్వాస మూలమున మాత్రము కాక క్రియల మూలముననను నీతిమంతుడని యెంచబడును (యాకోబు 2:24). ఏలయనగా ప్రాణము లేని శరీరము యేలాగో

మృతమో ఆలాగే క్రియలు లేని విశ్వాసము మృతము (యాకోబు 2:26).

పై వచనములను బట్టి ఒకడు రక్షింపబడాలంటే విశ్వాసము ఒక్కటే మాత్రమే సరిపోదని ఆత్మావేశ లేఖకుడు చెప్పుచున్నాడు. కొన్నిసార్లు విశ్వాసముంచితేనే చాలు యని బోధించేవారు యోహాను 3:16ను ఎత్తిచూపుదురు. అక్కడ విశ్వాసము మాత్రమే చాలునని క్రీస్తు చెప్పలేదు. సరిగదా మనము దేవుని యందు విశ్వాసముంచిన యెడల నిత్యజీవమును ఆయన అనుగ్రహించును యని చెప్పారు. ఇక్కడ ప్రశ్న ఏమంటే ఒకడు దేవుని యందును క్రీస్తునందును నిజమైన విశ్వాసం కలిగి యుంటే ఏమి చేయును? అతడు ప్రభువుకు లోబడును గదా? అదే అసలైన సంగతి.

అవును విశ్వాస మూలమున నీతిమంతులుగా తీర్చబడతాము గాని విశ్వాస మూలమున మాత్రమే కాదు (రోమా 5:1). మనము విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నాము (ఎఫెసి 2:8-9) గాని విశ్వాసము ఒక్క దానివలననే కాదు. ఒకడు విశ్వాసముంచి మారు మనసు బాప్తిస్మము పొందకుండా రక్షింపబడగలడని ఎవడైనా చెప్పవచ్చును. బైబిలు చెప్పు విశ్వాసము క్రియా జనక విశ్వాసము.

నిజానికి సమస్య అంతా విశ్వాసం అనగా ఏమిటో యర్థము చేసుకొనుటలో ఉన్నది. బైబిలు చెప్పు విశ్వాసము, పనిచేసే విశ్వాసము, విధేయత చూపే విశ్వాసము. రోగి అయినవాని నొకని కొందరు ప్రభువు దగ్గరకు తెచ్చిన వారి విశ్వాసాన్ని గూర్చి ప్రభువు చెప్పినది జ్ఞాపకము చేసుకొందము (మత్తయి 9:2). విశ్వాసాన్ని గూర్చిన మాటలకంటే క్రియలు కనుబరచే విశ్వాసాన్ని ఆయన కోరుచున్నారు. ఆయన ఆజ్ఞలకు లోబడుచూ మన విశ్వాసాన్ని ప్రదర్శించాలని ఆయన కోరుచున్నారు. అట్లు కాకపోతే మన విశ్వాసము మృతమైనది వ్యర్థమైనది.

క్రీస్తు సువార్త ఇచ్చు ఆజ్ఞలలో విశ్వాసము ఒకటి. అది దేవుని వాక్యమును వినుట ద్వారా కలుగును. (రోమా 10:17) దానినిబట్టి ఒకడు మారు మనస్సు పొందునట్లు నడిపించబడును. ప్రభువును తన నోటితో ఒప్పుకొని బాప్తిస్మము పొందునట్లు నడిపించును. యిది లేకుండా అతని విశ్వాసము ప్రభు ఆజ్ఞలకు లోబడనొల్లదు నిజమైన విశ్వాసమున్నచోట విధేయత ఇట్టే కనపడును. అది ప్రభువు ఆజ్ఞలను ప్రశ్నించదు గాని వాటికి లోబడ్తాది. ఆయన బోధకు లోబడును గాని దాన్ని వ్యతిరేకించదు.

నమ్మి బాప్తిస్తము పొందినవాడు రక్షింపబడును. నమ్మని వానికి శిక్ష విధింపబడునని క్రీస్తు చెప్పారు (మార్కు 16:15-16). ఒకడు విశ్వసించని యెడల అతడు ప్రభువుకు విధేయత చూపడు. అదే రీతిగా విశ్వసించిన యెడల అతడు లోబడును. అనగా బాప్తిస్మము పొందును. అపోస్తలుల కార్యములలో ఉన్న అన్ని సందర్భము లలోనూ యిది మనకు కనబడును. అన్ని సందర్భములలోను సువార్త ప్రకటించబడింది. ప్రజలు విశ్వసించి మారు మారు మనస్సు పొంది బాప్తిస్మము పొంది యున్నారు.

అపొ.కా 2వఅధ్యాయములో విశ్వసించిన వారిని మనము కనుగొంటాము. వారిలో కొందరు కొన్ని రోజుల క్రిందటే క్రీస్తును సిలువ వేయుటలో పాత్రధారులై యుండిరి. అయితే పేతురును, అపోస్తులులును వారికి సువార్త బోధించారు. యేసే నిజమైన దేవుని కుమారుడని అపోస్తులలు వారికి నిరూపించారు. వినిన వారు నమ్మి సహోదరులారా మేమేమి చేతుము? యని ప్రశ్నించారు. (అపో.కా 2:37). ఇంకొక మాటలో వారు తన విశ్వాసాన్ని క్రియా రూపముగా తెలియజేయుటకు సిద్ధమయ్యారు. ఆ దినమందు 3000 మంది బాప్తిస్మము పొందారు (అపొ.కా 2:41). ఫిలిప్పు సమరయులకు సువార్తను ప్రకటింపగా

అనేకులు విశ్వసించి బాప్తిస్మము పొందారు (అపొ.కా 8:12). ఫిలిప్పు షనుడైన ఒక నపుంసకునికి సువార్త బోధింపగా అతడు విశ్వసించి బాప్తిస్మము పొందాడు. అపొ.కా 8:26-39; అపోకా 16వ అధ్యాయంలో పౌలు సీలాలు ఫిలిప్పయి చెరసాల అధిపతికి అతడు విశ్వసించి బాప్తిస్మము పొందాలని చెప్పగా తానును తన ఇంటి వారును వెంటనే బాప్తిస్మము పొందారు (అపోకా 16:30-33).

ఒకే ఒక్క విశ్వాసమున్నదని లేఖనములు బోధించుచున్నాయి (ఎఫెస్సీ 4:5). ఒకే ఒక్క బైబులున్నది. మనం దానిని అంగీకరించి పఠించిన యెడల అందరము ఒకే విశ్వాసం కలిగి ఉంటాము. ఆ విశ్వాసము మనలను ప్రభువుకు లోబడేలాగున అనగా బాప్తిస్మము పొంది రక్షింపబడే లాగున నడిపిస్తాది.

# 7. పాపముల విషయమై మారు మనస్సు

## (Repentance of Sins)

సువార్త ఇచ్చు మరియొక ఆజ్ఞ మారు మనస్సు. మారుమనస్సు అనగా ఏమిటి? యేసుక్రీస్తు మరణ సమాధి పునరుత్థానములకు మారు మనసుకు ఉన్న ప్రాముఖ్యత ఏమిటి? మారుమనస్సు అనగా మనసు మార్చుకొనుట: వేరొక దిశగా పయనించుట మార్పు నొందుటయని చెప్పుకొనవచ్చును. మారు మనస్సును చిత్రీకరిస్తూ యేసుక్రీస్తు ఒక ఉదాహరణ చెప్పారు. “మీకేమి తోచుచున్నది? ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. అతడు మొదటి వాని యొద్దకు వచ్చి కుమారడా! నేడు పోయి ద్రాక్ష తోటలో పనిచేయుమని చెప్పగా వాడు పోను యని ఉత్తరము ఇచ్చెను. గాని పిమ్మట మనసు మార్చుకొని పోయెను. పిమ్మట అతడు రెండో వాని వద్దకు వచ్చి ఆ ప్రకారమే చెప్పగా వాడు అయ్యా పోదుననెను కానీ పోలేదు. ఈ ఇద్దరిలో ఎవడు తండ్రి ఇష్ట ప్రకారము చేసినవాడని వారి నడిగెను. అందుకు వారు మొదటి వాడే యనిరి. అందుకు యేసు సుంకరులును వేశ్యలును మీకంటే ముందుగా దేవుని రాజ్యములో ప్రవేశింతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. యోహాను నీతి మార్గమున మీ వద్దకు వచ్చెను. మీరతని నమ్మలేదు. అయితే సుంకరులును వేశ్యలు అతనిని నమ్మిరి. మీరు అది చూచియు అతని నమ్మనట్లు పశ్చాత్తాప పడకపోతిరి” (మత్తయి 21 28-32). ఒకడు తన పాపముల నుండి వెనుతిరిగినప్పుడు అది క్రీస్తు మరణమునకు సాదృశ్యముగా యున్నది. తన గత పాపముల విషయమై అతడు మృతుడైన

వాడవుతాడు గనుక మారుమనస్సు ఎంత ప్రాముఖ్యమో మనము చూడగలము.

మానవుడు పాపి గనుక (రోమా 3:23) పాపము వలన వచ్చు జీవిత మరణము గనుక (రోమా6:23) మానవుడు మారు మనస్సు పొందాలి లేదా నశించాలి యని క్రీస్తు బోధించారు (లూకా 13:3). దీనిని మరలా లూకా 13:5 లో ఆయన వక్కాణించారు. ఇంకొక మాటలో ఒకడు మారు మనస్సు పొందని యెడల పాపముల నుండి వెనుతిరగని యెడల అతడు నశిస్తాడని ప్రభువు చెప్పుచున్నారు. ఆయన మరలా ఇట్లు చెప్పారు. అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది నుంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషము కంటే మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును. (లుకా 15:7)

మారు మనసు అనగా పాపముల విషయమై పశ్చాత్తాపము పడుట కంటే ఎక్కువవైనదని గ్రహించుము. దొంగ పట్టుబడి జైలు పాలైనందున అతడు విచారించవచ్చును. అతడు తాను చేసిన పనిని గూర్చి గాక పట్టుబడినందుకు విచారించవచ్చును. అది మారు మనస్సు కాదు. అపో.పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. “దైవ చిత్తాను సారమైన దుఃఖము రక్షణార్థమైన మారు మనస్సును కలగజేయును ఈ మారుమనస్సు దుఃఖమును పుట్టించదు. అయితే లోక సంబంధమైన దుఃఖము మరణమును కలగజేయును” (2కొరంథి7 :10). దైవ చిత్తానుసారమైన దుఃఖము మారు మనసుకు నడిపించును గాని అది మారు మనస్సు కాదు.

ఎవరు మారు మనసు పొందాలి? పౌలు ఏథెన్సు పుర ప్రజలకు

బోధిస్తూ దేవుడు ఆ అజ్ఞాన కాలమును చూచి చూడనట్టుగా ఉండెను గాని ఇప్పుడైతే అందరూ అంతటా మారు మనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించి యున్నాడు అని చెప్పెను. (అపొ. 17:30). దీనిని బట్టి మనుషులు అందరూ అన్ని చోట్ల మారు మనసు పొందవలెనని కోరుచున్నారు. ఒకానొకప్పుడు మన అజ్ఞానమును బట్టి దేవుడు గతంలో చూచి చూడనట్టుగా యుండెను గాని ఇప్పుడయితే మన అజ్ఞానాన్ని ఆయన సహించడు. మరల పేతురు ఇట్లు చెప్పుచున్నాడు. "కొందరు ఆలస్యమని ఎంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాదు గాని ఎవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరూ మారు మనస్సు పొందవలెనని కోరుచు మీ యెడల దీర్ఘశాంతము కలిగి యున్నాడు (2 పేతురు 3:9).

అందరు మారు మనసు పొందాలన్నప్పుడు పాపము చేసిన వారందరూ మారు మనసు పొందాలని లేఖనము సూచించుచున్నవి. వీరిలో పసిబిడ్డలు ఉండరు. చిన్న పిల్లలు ఉండరు ఏలయనగా అట్టి వారిదే పరలోక రాజ్యమని ప్రభువు పలికారు (మత్తయి 18:13). సరిగదా ఎవరైతే మారుమనస్సు పొందవలసిన వయసులో ఉన్నారో అనగా మంచి చెడుల విచక్షణ వయస్సు కలిగిన వారు ఉంటారో, వారు మారు మనసు పొందవలెను. వారు తమ చెడు నడతను గుర్తించి దాని నుండి తొలగవలసిన వారు. యుక్త వయసు వచ్చిన వారే మారు మనస్సు పొందాలి.

అపొ.కా2వ అధ్యాయంలో పేతురు మిగిలిన అపొస్తులులు సువార్త ప్రకటించుట మనము చూచుచున్నాము. ఆ పెంతెకోస్తు దినమున వారు పాపులకు సువార్త ప్రకటించుచుండిరి. వారు యేసును సిలువ వేయుటలో భాగస్వాములైనవారు. అందువలన పాపక్షమాపణ నిమిత్తము ఏమి

చేయాలో సహజముగా వారు తెలుసుకొన గోరారు. వారికి పేతురు "మీరు మారుమనస్సు పొంది మీలో ప్రతీ వాడును పాపక్షమాపణ నిమిత్తము యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరమును పొందుదురు" యని చెప్పాడు (అపొ.కా. 2:38). తరువాత మరియొక ప్రసంగములో ప్రభువు సముఖము నుండి విశ్రాంతి కాలములు వచ్చు నట్లును మీ కొరకు నియమించిన క్రీస్తు యేసును ఆయన పంపునట్లును మీ పాపము తుడిచివేయుబడు నిమిత్తమును మారు మనసు పొంది తిరుగుడి యని పేతురు చెప్పారు. (అపొ.కా. 3:19).

ఈ లేఖనముల నుండి మారు మనస్సు సువార్త ఇచ్చు అజ్ఞలలో యొకటి యని మనము తెలుసుకొనగలము. ప్రజలు రక్షణ పొందాలంటే వయస్సు వచ్చిన వారందరూ తమ పాపముల నుండి వైదొలిగి ఆయనకు విధేయత చూపాలి. ఇంకొక మాటలో ఒకడు మారు మనసు పొందకుండా రక్షింపబడలేడు. పరలోకము చేరుకొనలేడు. నైతికముగా మంచి జీవితము జీవిస్తే సరిపోదు మరలా అపోస్తలుల కార్యముల గ్రంథములు పరిశీలిస్తే రక్షణ పొందిన వారి విషయంలో మారు మనస్సును గూర్చి నేరుగా చెప్పబడకపోయినా అది సువార్తలో ఇమిడి యున్నదని గ్రహించుకోగలము. ఉదాహరణకు అపొ.కా. 16లో పౌలు సీలాలు చెరసాల అధిపతికి ప్రభువు యొక్క వాక్యము వివరించినప్పుడు అతడు వారి గాయములను కడిగెను యని చెప్పబడినది. అది మారుమనస్సు కాదా? అపొ.కా 9లో పౌలు విషయములోనికి వస్తే అతడు క్రైస్తవుల హింసకుడు గాని, ప్రభువు అతనికి కనబడిన తరువాత అతడు గొప్పగా మారిపోయాడు. అతడు సువార్తకు లోబడుచు బాప్తిస్మము పొందుటయే గాక సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించాడు. గతంలో అతడు క్రీస్తును ద్వేషించాడు ఆయన సంఘాన్ని

హింసించాడు. ఇప్పుడు సువార్త చాటుచున్నాడు. యిది మారుమనస్సు కాదా?

సువార్తకు లోబడుటలో హృదయము మార్చబడతాది. అది విశ్వాసము వలన కలుగును. జీవితము మార్చబడతాది. అది మారు మనసు వలన కలుగును. అతని పరిస్థితి బాప్తిస్మము వలన మార్చబడును. మారు మనసు పొంది బాప్తిస్మము పొందగా ఒకని గత పాపములన్నియు కడిగి వేయబడతాయి. అతడు నూతన సృష్టి అవుతాడు. (2కొరింథి 5:17). క్రీస్తులో క్రొత్త వాడవుతాడు (గలతి 3:26-27).

ఒకడు క్రైస్తవుడైన తరువాత అతడు మారు మనసు పొందవలసిన సందర్భాలు ఉండవచ్చును. క్రైస్తవుడు పరిపూర్ణుడు కాడు. నమ్మకమైన క్రైస్తవులు కూడా పాపములో పడతారు. అట్టివారు తమ పాపములను దేవుని యెదుట ఒప్పుకొని ఆయనను క్షమాపణ వేడుకొడవలెను (యాకోబు 5:16; అపో.కా 8:22) లేనియెడల వారును నశింతురు.

# 8. క్రీస్తును ఒప్పుకొనుట

## (Confession of Christ)

యేసుక్రీస్తు దేవుని కుమారుడని నోటితో ఒప్పుకొనవలెననెడిది సువార్త ఇచ్చు మరియొక ఆజ్ఞ. ఒప్పుకొనుట అనగా తెలియజేయుట, అంగీకరించుట, ప్రకటించుట. వేరొకని యందున్న విశ్వాసమును నోటితో బయలుపరచుటయని చెప్పవచ్చును. ఆయనకు విధేయులు కావలెను. వారందరూ ఆయన నామమును ఒప్పుకొనవలెనని ప్రభువు కోరుచున్నారు. యేసుక్రీస్తు దేవుని కుమారుడని తాను ఒప్పుకొనుచున్నానని ప్రజల ముందు పలకవలెను. అట్లు ఒప్పుకొనుటకు నిరాకరించు వానిని ప్రభువు రక్షించడు.

మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోక మందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల ఎదుట ఎవడు నన్ను ఎరుగననునో, వానిని పరలోక మందున్న నా తండ్రి యెదుట నేనును ఎరుగనందును యని చెబుతూ ఒప్పుకొనుట యొక్క ప్రాముఖ్య తను క్రీస్తు బోధించారు (మత్తయి 10:32-33). ఇక్కడ కొన్ని సంగతులు గమనించుదము.

1. అందరూ క్రీస్తును ఒప్పుకోవాలి. వారెవరైనను ఎక్కడివారైనను సత్యము ఇంకా నిలిచేయున్నది.
2. ఆ ఒప్పుకోలు క్రీస్తును గూర్చి యున్నది గాని అతని పాపములను గూర్చి కాదు. ఒకని విశ్వాసాన్ని ప్రభువు కోరుచున్నారు. తదుపరి అతని పాపములను ఆయన క్షమిస్తారు.

3. ఈ ఒప్పుకోలు మనుష్యుల ఎదుట చేయబడాలి. దీనికి సాక్షులు ఉండాలి. ఒకడు నిజముగా క్రీస్తునందు విశ్వాసముంచిన యెడల అతనికున్న విశ్వాసమును అందరూ తెలుసుకొన గోరాలని ఆయన కాంక్షించును.

4. ఏ వ్యక్తి ఆయనను మనుష్యుల యెదుట ఒప్పుకొంటాడో అట్టివానిని ఆయన తన తండ్రియైన దేవుని యెదుట ఒప్పుకొంటారు. ఈ గొప్ప ఆశీర్వాదాన్ని గూర్చి ఒక్కసారి ఆలోచించు. దేవుని కుమారుడే నన్ను తండ్రి తండ్రి ఎదుట ఒప్పుకొనును. అంతా అంతే. ఎంత ఘనమైన ఘనతయో! తరువాత ప్రభువేమి అడుగుచున్నారు? ఆయనను మనుష్యుల యెదుట ఒప్పుకొనుమని అడుగుచున్నారు.

5. ఆయనను ఎరుగనని ఎవడు చెబుతాడో. వానిని తండ్రి ఎదుట ఆయన కూడా ఎరుగనని చెప్పుదురు. ఆయనను ఒప్పుకొనని వారిని ఆయనకు లోబడని వారిని ఏమి చేయాలో దానిని ఆయన చేయును. వారు ఎవరైనను ఎక్కడివారైనను యిది అందరికీ వర్తించును.

గనుక ఈ రెండు చిన్న వచనములలో చాలా చెప్పబడినది. ఆశీర్వాదములను శాపములను కూడా ప్రభువు చూపించారు. అదే సమయంలో ప్రతి వ్యక్తి తనకు తానే నిర్ణయించుకునే శక్తిని ఆయన కలుగజేసియున్నారు. క్రీస్తును ఒప్పుకొనని వారి సంగతేమిటి? యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెననే ఒప్పు కొనని వంచకులు అనేకులు లోకములో బయలుదేరి ఉన్నారు. అట్టి వాడే వంచకుడును క్రీస్తు విరోధి అయి ఉన్నాడని యోహాను తెలియజేసాడు (2 యోహాను 1:7). ప్రభువును ఎవరెవరు ఒప్పుకోవాలో అను వానికి ప్రతివాని నాలుకయు తండ్రి

దేవుని మహిమార్థమై యేసు క్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లు దేవుడాయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీ 2:11).

తరువాత ఈ విశ్వాసం నోటితో ఒప్పుకొనుటయే గాక అది రక్షణార్థమైనదని మనకు తెలియజేయబడినది. అదే మనగా యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింప బడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును. రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును (రోమా10:9-10). నీవు రక్షింపబడాలంటే నీ పాపములను ఒప్పుకొని ఆయన ను అంగీకరిస్తే చాలు అని చాలా తప్పుగా కొందరు బోధిస్తారు. అయితే విశ్వాసము సంగతి ఏమిటి? మారు మనస్సు? మారుమనస్సును గూర్చి ఇక్కడ ఏమీ చెప్పబడలేదు సులభమార్గాన్ని ఎంచుకునేవారు పలు సంగతులను విస్మరిస్తారు అయితే తరువాత వచనమే విశ్వాసము, ఒప్పుకోలు రక్షణ విషయంలో ఎట్లు మిళితమై యున్నదో తెలియజేయుచున్నది.

మొదటిగా ఒకడు హృదయంలో విశ్వసించాలని లేఖనములు చెప్పుచున్నవి. అయితే నీతి కలుగునట్లు ఒకడు విశ్వసించును అనగా విశ్వసించగానే ఒకడు రక్షింపబడడు గాని దానికి నాంది పలుకుచున్నాడు రెండవదిగా రక్షణ కలుగునట్లు ఒకడు నోటితో ఒప్పుకొనును. యేసుక్రీస్తు దేవుని కుమారుడనేది ఆ ఒప్పుకోలు. ఇంకొక మాటలో అతడు రక్షింపబడి పోలేదు గాని రక్షణ కొరకు ఒప్పుకొనుచున్నాడు. ఇంకా యేసుక్రీస్తు నందరి విశ్వాసము, ఆ విశ్వాసం యొక్క ఒప్పుకోలు రక్షణ పొందుటకు సరిపోవు. ఒకడు విశ్వాసము ఒప్పుకోలు లేకుండా రక్షింపబడలేదు కానీ ఇంకా కొంత చేయవలసియున్నది.

చివరగా ఒకడు బాప్తిస్మము పొందకముందు తన విశ్వాసాన్ని ఒప్పుకొనిన ఒకని ఉదాహరణ మనకున్నది. ఆ ఉదంతమును లేఖనములో పరిశీలింపుము:

“ ప్రభువు దూత నీవు లేచి దక్షిణముగా వెళ్లి యేరూషలేము నుండి గాజాకుపోవు అరణ్య మార్గమును కలిసి కొమ్మని ఫిలిప్పుతో చెప్పగా అతడు లేచి వెళ్ళెను. అప్పుడు ఇతియోనీయుల రాణి అయిన కందాకే క్రింద మంత్రియై ఆమె యొక్క ధనగారమంతట మీదనున్న ఇతియోపియుడైన నపుంసకుడు ఆరాధించుటకు యెరూషలేమునకు వచ్చియుండెను. అతడు తిరిగి వెళ్ళుచు తన రథము మీద కూర్చుండి ప్రవక్తయైన యెషయా గ్రంథము చదువుచుండెను. అప్పుడు ఆత్మ ఫిలిప్పుతో నీవు ఆ రథము దగ్గరకు పోయి దానిని కలిసి కొమ్మని చెప్పెను. ఫిలిప్పు దగ్గరకు పరిగెత్తుకొని పోయి అతడు ప్రవక్తయైన యెషయా గ్రంథము చదువుచుండగా విని నీవు చదువు నది గ్రహించుచున్నావా? యని అడగగా అతడు ఎవడైనను నాకు త్రోవ చూపకుంటే ఏలాగు గ్రహింపగలనని చెప్పి రథమెక్కి తనతో కూర్చుండుమని ఫిలిప్పును వేడుకొనెను. అతడు లేఖనమందు చదువుచున్న భాగమేదనగా ఆయన గొర్రెవలె వధకు తేబడెను. బొచ్చు కత్తిరించు వాని ఎదుట గొర్రెపిల్ల ఎలాగు మౌనముగా ఉండెనో. అలాగే ఆయన నోరు తెరవకుండెను ఆయన దీనత్వమును బట్టి ఆయనకు న్యాయవిమర్శ దొరకకపోయెను. ఆయన సంతానమును ఎవరు వివరింతురు? ఆయన జీవము భూమి మీద నుండి తీసివేయబడినది.

“ఇప్పుడు నపుంసకుడు ప్రవక్త ఎవని గూర్చి ఈలాగు చెప్పుచున్నాడు? తన్ను గూర్చియా? వేరొకని గూర్చియా? దయచేసి నాకు తెలుపమని ఫిలిప్పును అడిగెను అందుకు ఫిలిప్పు నోరు తెరిచి

ఈ లేఖనమును అనుసరించి అతనికి యేసుని గూర్చిన సువార్త ప్రకటించెను. వారు త్రోవలో వెళ్ళుచుండగా నీళ్లున్నయొక చోటికి వచ్చినప్పుడు యిదిగో నీళ్లు నాకు బాప్తిస్మము ఇచ్చుటకు ఆటంక మేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. (ఫిలిప్పు నీవు పూర్ణ హృదయముతో విశ్వసించిన యెడల పొందవచ్చునని చెప్పెను. అతడు యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించు చున్నానని ఉత్తరమిచ్చెను) ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరు నీళ్లలోనికి దిగిరి అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మ మిచ్చెను. వారు నీళ్లలో నుండి వెడలి వచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్ళెను. అతడు ఫిలిప్పును మరి ఎన్నడును చూడలేదు" (అపొ.కా 8:26-39).

ఇక్కడ జరిగినదంతయు చాలా విపులముగానే యున్నది క్రీస్తును గూర్చి అతడు బోధించాడు. ఆయనకు విధేయత చూపుటలో ఏమి చేయాలో తెలియజేశాడు. ప్రభువును గూర్చి తెలుసుకొనిన తరువాత ఆయన ఆజ్ఞలకు లోబడ గోరాడు. ఫిలిప్పు అతనికి బాప్తిస్మమీయకముందు అతడు యేసుక్రీస్తు దేవుని కుమారుడని నమ్ముచున్నాడో లేదో తెలిసి కొనగోరాడు. ఆనపుంసకుడు తన విశ్వాసాన్ని నోటితో ఒప్పుకొన్నాడు. బాప్తిస్మము పొంది రక్షింపబడి తన మార్గమున సంతోషంతో వెళ్ళాడు.

ఈ ఉదంతమును బట్టియు రక్షణ విషయమై విశ్వాసపు టొప్పుకోలును గూర్చియున్న లేఖనములను బట్టియు ఎవరికైనా బాప్తిస్మమీయకమందు అతడు క్రీస్తు దేవుని కుమారుడని నమ్ము చున్నాడో లేదో బహిరంగముగా ఒప్పుకొనజేయుదుము. అవును అని అతడనగానే మనం అతనికి బాప్తిస్మమీయ వచ్చును.ఈ ఒప్పుకోలు తరచు మంచి ఒప్పుకోలు యని చెబుతూ ఉంటాము. అంత కన్నా మంచి ఒప్పుకోలు

ఏముంటాది?

గనుక ఒకడు రక్షింపబడాలంటే అతడు సువార్తను వినాలి, దానిని విశ్వసించాలి. తన పాపముల విషయమై మారు మనస్సు పొందాలి. యేసు దేవుని కుమారుడనే తన విశ్వాసాన్ని ఒప్పుకోవాలి. పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందాలి. ఈ విషయంలో రక్షణ మార్గంలో ఒప్పుకోలు ఒక భాగమై ఉన్నది. అది సువార్త ఇచ్చు ఆజ్ఞలలో ఒకటైయున్నది. ఒప్పుకోలు ఒకటి మాత్రమే రక్షించదు గాని అది లేకుండా ఎవడు రక్షింపబడలేడు. రక్షణ మార్గములో ప్రభువు ఒప్పుకోలును యుంచారు గనుక అది ప్రాముఖ్యమైనదై యున్నది.

# 9. పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము

## (Baptism for the Remssion of Sins)

కాలమంతటిలోనూ బాప్తిస్మమును గూర్చి గొప్ప భేదాభిప్రాయములున్నవి. అది బైబిలు బోధించిన ఒక అంశము, సువార్త ఇచ్చు ఆజ్ఞలలో అది ఒకటి. మిగతా ఆజ్ఞల కంటే ప్రాముఖ్యమైనది కాదు గాని మిగతా ఆజ్ఞలవలె యిదియును ప్రాముఖ్యమైనది. సువార్త ఆజ్ఞలలో ఏ ఒక్కటి సరిపోదు. వాటన్నింటికి లోబడినప్పుడే రక్షణ సాధ్యమవుతాది.

ఈ పాఠంలో బాప్తిస్మమును గూర్చి ఎక్కువ తెలుసుకొన గోరుచున్నాము. ఆ మాటలోని అర్థాన్ని తెలుసుకొందాము. యిది సులభమే. బాప్తిస్మము అను మాట గ్రీకు భాష నుండి కలిగినది. బాప్టిజో అను గ్రీకు పదముకు ముంచుట, పూర్తిగా ముంచుట నీటితో సంపూర్తిగా కప్పుట, పాతి పెట్టుట యని దాని అర్థము. లేఖనములు ఇట్లు చెప్పుచున్నవి: "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి ఏలాగు లేవబడెనో అలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతి పెట్టబడితిమి" (రోమా 6:3-4). మీరు బాప్తిస్మమునందు ఆయనతో కూడా పాతి పెట్టబడిన వారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడా లేచితిరి (కొలస్స 2:12) .

అట్లయినప్పుడు చిలకరింపు కుమ్మరింపుల సంగతేమిటి? అవి

మానవ కల్పితక్రియలు యని తీసి పారవేయాలి. నీటిలో ముంచబడుటకు బదులు అవి ప్రవేశపెట్టబడినవి. అయితే దేవుని వాక్యాన్ని గౌరవించేవారు అట్టి మానవ కల్పిత పద్ధతులకు లోబడరు.

తరువాత వివిధ బాప్తిస్మములను గూర్చి బైబిలులో చదవగలము అయితే ఒకే ఒక్క బాప్తిస్మమున్నది యని పౌలు చెప్పుచున్నాడు (ఎఫెసీ 4:5). అయితే ఈరోజు అమలులో యున్న బాప్తిస్మము యేది? (అపొ.కా 8:26-39). మనము ఫిలిప్పును గూర్చియు నపుంసకుని గూర్చియు చదువుతాము. ఫిలిప్పు ఈ నపుంసకునికి క్రీస్తును గూర్చియు ఆయన చిత్తమును గూర్చియు బోధించిన తరువాత ఆయన బాప్తిస్మము పొందగోరాడు "వారు త్రోవలో వెళ్ళుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు యిదిగో నీళ్లు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నీవు పూర్ణ హృదయముతో విశ్వసించిన యెడల పొందవచ్చునని చెప్పెను. అతడు యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుచున్నానని యుత్తర మిచ్చెను. అంతట ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరు నీళ్లలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. వారు నీళ్లలో నుండి బయటకు వచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను. నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్లెను." (అపొ.కా 8:36-39) ఇప్పుడు ఇక్కడ కొన్ని సంగతులను గమనించుదాం.

1. ఈ మనుష్యుని యొక్క విధేయతకు బాప్తిస్మము ఒక సుఖాంతము.

2. యిది నీటిలో సమాధి, నీటిలో ముంచబడుట

3. గనుక ఈ విషయంలో సందేహ పడవలసిన సమస్య లేదు. వారిద్దరూ నీళ్లలోనికి దిగిరి. ఫిలిప్పు నపుంసకుడు నీళ్లలోనికి దిగగా

ఫిలిప్పు అతనిని నీళ్లలో పూర్తిగా ముంచెను, పాతి పెట్టెను. బాప్తిస్మము ఇచ్చిన తరువాత వారిద్దరూ నీళ్లలో నుండి వెడలి వచ్చారు. దీనిని ప్రశ్నించే వారెవరు? ప్రభువు యొక్క మాటను ఉన్నది ఉన్నట్టే పాటించగా దానిని ఎవరు ప్రశ్నిస్తారు?

తరువాత యోహాను 3:3-5లో ఇట్లు చెప్పబడినది. “అందుకు యేసు అతనితో ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. అందుకు నీ కోదేము ముసలివాడైన మనుషుడేలాగు జన్మింపగలడు? రెండో మారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింపగలడా? యని ఆయనను అడుగగా యేసు ఇట్లనెను. ఒకడు ఆత్మ మూలముగను,నీటి మూలముగను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింప లేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను” ఒకని నిరీక్షణ విషయంలో నీటి యొక్క పాత్ర ఏమిటి? అది బాప్తిస్మమును గూర్చినది. దానినే మనము ధ్యానించుచున్నాము. ఒకనిని లేఖనములు (ఆత్మ) ద్వారా నడిపించుచుండగా అతడు బాప్తిస్మము పొంది నీటి ద్వారా తిరిగి జన్మిస్తాడు (1 పేతురు1:23). యిది 1 కొరింథీ 12:13, రోమా 6:3-4లో యున్న లేఖనములకు సరిపడుచున్నదని మనం గ్రహించుకోగలము. యిదియు మరికొన్ని లేఖనములును బాప్తిస్మము మనలను దేవుని రాజ్యములో చేర్చునని తెలియజేయుచున్నవి.

మరలా పౌలు తీతుకు ఇట్లు వ్రాసాడు: మనము నీతి ననుసరించి చేసిన క్రియల మూలముగా గాక తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను పరిశుద్ధాత్మమనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను (తీతు 3:5). ఇక్కడ చెప్పబడిన పునర్జన్మ సంబంధమైన స్నానమే బాప్తిస్మము. గనుక బాప్తిస్మము అనగా నీటిలో సమాధి చేయబడుట, ముంచబడుట. నేడు అమలులో

ఉన్న బాప్తిస్మము యిది ఒక్కటే.

బాప్తిస్మము యేమేమి చేయునో లేఖనములను పరిశోధించుట ద్వారా తెలుసుకొనగలము. అది రక్షించును. దానికి సాదృశ్యమైన బాప్తిస్మము మనలను రక్షించుచున్నది. అదే దనగా శరీర మాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థానమూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే (1పెతురు 3:21). బాప్తిస్మము ఒక్కటి మాత్రమే రక్షించునని అపోస్తలుడు చెప్పుటలేదు. మరల నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మిని వానికి శిక్ష విధింపబడునని ప్రభువే చెప్పారు. (మార్కు 16:16). బాప్తిస్మము ఎప్పుడు రక్షించును? ఒకడు విశ్వసించి బాప్తిస్మము పొందినప్పుడు రక్షించును. దానిని కాదంటే ప్రభువును కాదన్నట్లే యగును.

తరువాత పాప క్షమాపణ కొరకు బాప్తిస్మము పొందాలి: పేతురు మీరు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు యని చెప్పెను (అపో.కా 2:28). తన పాపములు కడిగి వేసుకొనునట్లు పౌలు బాప్తిస్మము పొందవలెనని చెప్పబడెను (అపో.కా22:16). మరల అది ప్రభువుచే ఆజ్ఞాపింప బడినది. "యేసుక్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను" (అపో.కా10:48).

పాప క్షమాపణ రక్షణ పొందడమే కాకుండా బాప్తిస్మము ద్వారా ఒకడు యేసుక్రీస్తు చిందించిన రక్తము దరికి చేరుకొనును. అనేకుల పాప క్షమాపణ నిమిత్తము చిందింపబడిన యేసు రక్తమును గూర్చి మత్తయి 26:38లో చదువగలము. పెంతుకొస్తునాడు ప్రజలు రక్షణ పొందవలెనంటే వారు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము

క్రీస్తు నామమున బాప్తిస్మము పొందవలెనని పేతురు చెప్పెను. అనగా సువార్త యిచ్చు ఈ సులభ ఆజ్ఞలకు లోబడుట ద్వారా ఒకడు పాపములను శుద్ధి చేసే యేసు రక్తము దరికి చేరుకొనును. మరల యేసు రక్తము ద్వారా మనకు విమోచనము అనగా మన పాపములకు క్షమాపణ కలిగి యున్నదని ఎఫెసీ1:7ను, కొలస్స1:4ను చెప్పుచున్నది. పౌలు యొక్క పాపములు కడిగి వేయబడుటకు అతడు బాప్తిస్మము పొందాలని చెప్పబడినది. అట్లే రోమా 6:3:4లో మనము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని చెప్పబడినది. అనగా ప్రభువు యొక్క ఆజ్ఞకు లోబడుట ద్వారా నీటి సమాధి ద్వారా మన పాపములను పరిహరించే ఆయన రక్తము దరికి మనము చేరుకొందుము.

బాప్తిస్మము ద్వారా మనము క్రీస్తులోనికి ప్రవేశించుదుమని పౌలు చెప్పుచున్నాడు. “యేసుక్రీస్తు నందు మీరందరూ విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించుకొని యున్నారు” (గలతి 3:26-27) మరలా బాప్తిస్మము ఒక్కటి మాత్రమే సరిపోదు యని తెలుసుకోవాలి. దానికి ముందు విశ్వాసము మన మారు మనసు ఒప్పుకోలు అవసరము. ఒకడు రక్షింపబడిన తరువాత బాప్తిస్మము పొందవలెనని లేఖనములలో ఎక్కడా చెప్పబడలేదు. ఒకడు పదిసార్లు బాప్తిస్మము పొందియుండవచ్చును గాని అది సరియైన కారణం కొరకు పొందని యెడల అది బాప్తిస్మము కానే కాదు. అట్టివాడు లేఖనముల ప్రకారము బాప్తిస్మము పొందలేడు. ఒకే ఒక్క బాప్తిస్మమున్నది. అది నీటిలో ముంచబడాలి. పాప క్షమాపణ నిమిత్తం మారు మనస్సు పొందిన విశ్వాసి పొందే బాప్తిస్మము అది ఒక్కటే. వేరే కారణం నిమిత్తం బాప్తిస్మము పొందితే అది హాస్యాస్పదమగును. ప్రభువు యొక్క ఆజ్ఞకు లోబడి ఆయన చెప్పిన రీతిగా పొందితేనే బాప్తిస్మము

రక్షించును. రక్షింపబడిన ప్రతి వానిని ప్రభువు తన సంఘముతో చేర్చును.

చివరిగా బాప్తిస్మము ద్వారా ఒకడు ప్రభువు వలె నీటిలో పాతి పెట్టబడతాడు .అదే నీటి సమాధి నుండి తిరిగి లేస్తాడు, నూతన జీవితంలో ప్రవేశిస్తాడు. బాప్తిస్మములో ప్రభువు యొక్క మరణము సమాధి పునరుత్థానము చిత్రీకరించబడుచున్నది. ప్రభువు మార్గమును మనం అభివృద్ధి చేయలేము. ఆయనకు విధేయులైతే ఆయన రక్షిస్తారు! .

# 10. సువార్త యొక్క ఆశీర్వాదములు

## (Blessings of the Gospel)

సువార్త యొక్క వాస్తవములు ఆజ్ఞలు మాత్రమే గాక సువార్త యిచ్చు ఆశీర్వాదములున్నాయి. సువార్త యొక్క వాస్తవములను నమ్మవలెను, ఆజ్ఞలకు లోబడవలెను మరియు విశ్వసించి లోబడిన వారు అనుభవించుటకు సువార్తలో దీవెనలున్నాయి. అపో.పౌలు ఇట్లు చెప్పాడు: “మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక ఆయన క్రీస్తు నందు పరలోక విషయములో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకను గ్రహించెను. (ఎఫెసి 1:3). రోమా లోని క్రైస్తవులకు వ్రాయుచు, “నేను మీ యొద్దకు వచ్చినప్పుడు యేసు క్రీస్తు యొక్క ఆశీర్వాద సంపూర్ణముతో వత్తునని యెరుగుదును” అని అతడు తెలియజేశాడు. (రోమా 15:29). అయితే ఈ ఆశీర్వాదములేమిటి? అవి చాలా కలవు గాని వాటిలో కొన్నిటిని గమనించుదాము:

1. క్రీస్తు యొక్క సువార్త లోబడుట ద్వారా ఒకడు పాపక్షమాపణ పొందును.“ అందుకు పేతురు, మీరు మారు మనస్సు పొంది మీలో ప్రతి వాడును పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు” యని చెప్పెను (అపో.కా2:38). ఇంకో మాటలో ఒకడు రక్షించబడునని అర్థము (మార్కు 16:16). మరియు అతడు తిరిగి జన్మించిన వాడగను (యోహాను 3:3-5) అతని పాపము లన్నియు కడిగి వేయబడెనని అతడొక నూతన వ్యక్తి యని, నూతన జీవనమునారంభించుచున్నాడని

తెలుసుకొనుట ఎంత సంతోషమో!

2. సువార్తకు విధేయుడగుట ద్వారా ఒకడు క్రీస్తు లోనికి ప్రవేశించును: క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరు ఎరుగరా? (రోమా 6:3)". క్రీస్తు యేసు నందు విశ్వాసము ద్వారా మీరందరూ దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించుకొని యున్నారు". (గలతీ 3:26-27). "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను. యిదిగో కొత్త వాయెను". మనము క్రీస్తులో ఉంటే ఆయన ఇచ్చు ఆశీర్వాదములన్నియు మన కొరకు దాచియుంచబడినవి.

3. సువార్తకు లోబడుట ద్వారా మనము క్రీస్తు శరీరమైన సంఘములో ప్రవేశింతుము. 1కొరింథీ12లో అపో.పౌలు క్రీస్తు శరీరమును గూర్చి దీర్ఘముగా వివరించి యున్నాడు. క్రీస్తు శరీరమే ఆయన సంఘమని కూడా మనకు చెప్పబడినది (కొలస్స1:18,ఎఫెసీ 1:22-23). బాప్తిస్మము ద్వారా మనం ఆయన శరీరంలో ప్రవేశించు దుమని అతడు వివరించాడు."ఏలాగనగా యూదులమైనను, గ్రీసు దేశస్తులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను మనమందరము ఒక్క శరీరము లోనికి ఒక్క ఆత్మ యందే బాప్తిస్మము పొంది యుంటిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసిన వారమైతిమి.(1కొరింథీ 12:13). క్రీస్తు సంఘము లోకమంతటిలోనూ అతి శ్రేష్టమైనది, అది నాశనము చేయబడదు, నిరంతరము నిలుచును. అట్టి సంఘములో యుండుట ఎంత భాగ్యమో! ప్రభువు సంఘ సభ్యులుగా యుండుట ఎంత శ్రేష్టమో!

4. ఇప్పుడు మనము దేవుని కుమారులమై యున్నాము గనుక,

క్రైస్తవులము. "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధపడిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను"(1పేతురు 4:16). ఎందువలన? ఎందువలననగా మరి ఏ నామమందును రక్షణ లేదు! మరి ఎవరి వలనను రక్షణ కలగదు, ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుషులలో ఇయ్యబడిన మరియే నామమున రక్షణ పొందలేము." (అపో.కా4: 12). దీనిని గూర్చి ఆలోచించుము! క్రీస్తునందు విశ్వాసముంచి ఆయన ఆజ్ఞలకు లోబడితే ఆయన నామమును మనకిచ్చి మనలను ఆయన ఘనపరచుచున్నాడు. దానికిదే గొప్ప దీవెనయై యున్నది.

5. క్రైస్తవులుగా ఇప్పుడు మనము దేవుని ఆరాధించే స్థానములో యున్నాము."అయితే యదార్థముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది, తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధింపవలెనని యేసు చెప్పెను. (యోహాను 4:23-24). సరిగదా సమాజముగా కూడుట మానరాదని కూడా మనకు హెచ్చరిక చేయబడినది."కొందరు మానుకొను చున్నట్లుగా సమాజముగా కూడుట మానక ఒకనినొకడు హెచ్చరించుచు ఆ దినము సమీపించుట మీరు చూచుకొలది మరి యెక్కువగా అలాగు చేయుచు ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును, ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతుము" (హెబ్రీ 10:25). ప్రతివారము దేవుని ప్రజలతో కూడా దేవుని ఆరాధించుట ఎంత గొప్ప భాగ్యము! ఎంత ఘనతయో! మనతో యుందునని ప్రభువు వాగ్దానము చేశారు. గనుక మనము ఆయనను నిరుత్సాహ పరచజాలము "ఎక్కడ ఇద్దరు ముగ్గురు

నా నామమున కూడియుందురో అక్కడ నేను వారి మధ్య నుందును" యని ఆయన చెప్పారు (మత్తయి 18:20).

6. సహవాసము ఒక ఆశీర్వాదము "వారు అపొస్తలలు బోధయందును సహవాసమందును రొట్టె విరుచుట యందును ప్రార్థన చేయుటయందును ఎడతెగకయుండిరి"(అపొ.కా 2:42). మన తోటి క్రైస్తవులు మనకియ్య గలిగిన సహాయము ప్రోత్సాహము మనకు చాలా అవసరము. ప్రతి వారము కూడుకొనుటలోయున్న ప్రయోజన మియిది. సహవాసము వలన, కలసి ఆరాధించుటవలన, పని చేయుట వలన కలుగు ఆశీర్వాదములు మెండుగా యున్నవి.

7. ప్రార్థన చేసే తరుణము మనకున్న మరియొక ఆశీర్వాదము. దేవుడు ప్రతి వాని ప్రార్థనను ఆలకింపరు. "దేవుని పాపుల మనవి ఆలకింపడని యెరుగురుము. ఎవడైనను దేవ భక్తుడైయుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును యని లేఖనములు చెప్పుచున్నవి (యోహాను9:31). ఇంకొక మాటలో ప్రార్థన దేవుని బిడ్డ అయిన వారి కొరకు కేటాయించబడినది. అతడు తండ్రియైన దేవుని వేడుకొన గలడు. అప్పుడు కూడా అతని ప్రార్థన ఆయన చిత్త ప్రకారముండ వలెను. "ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేమనగా ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననునదియే (1యోహాను5:14). గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయం కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము". (హెబ్రీ 4:16). ప్రార్థనలో యున్నట్టి గొప్ప దీవెనలు గూర్చి ఇక్కడ పౌలు చెప్పియున్నాడు. మనకున్న అవసరమేదైనా దేనిని గూర్చి అయిన ప్రార్థించాలనీ ఆయన బిడ్డలవలే

వాటిని ఆయనకు ప్రార్థన ద్వారా తెలియచేయవచ్చును. ఆయన మన మనవి ఆలకించును గనుక మనము ఆయనకు ఎంత కృతజ్ఞులమై యుండాలో కదా!

8. ప్రతి ఆదివారమున ప్రభువు రాత్రి భోజనములో పాల్గొను నప్పుడు మనము ఆయనను ఘన పరచాలి. మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చుకొనుటయే గదా? మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలు పుచ్చుకొనుటయే గదా? మనమందరము యొక్కటే రొట్టెలో పాలు పుచ్చుకొనుచున్నాము. రొట్టె యొక్కటే గనుక అనేకులమై మనము ఒక్క శరీరమై యున్నాము యని పౌలు చెప్పు చున్నాడు. (1కోరింథి 10:16). మన కొరకు చనిపోయిన యేసుక్రీస్తును ప్రభు రాత్రి భోజనం ద్వారా జ్ఞాపకము చేసుకొనుట ఒక గొప్ప భాగ్యము. ఆయన శరీరము మన కొరకై నలుగగొట్టు బడెను. ఆయన రక్తము మన పాపక్షమాపణ నిమిత్తము చిందింపబడెను.

9. క్రీస్తు సువార్తకు లోబడుట వలన మనము పరిశుద్ధాత్మయను వరమును పొందియున్నాము. మరల అపొ.కా. 2:38ని చూస్తే పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందిన మనకు పరిశుద్ధాత్మయను వరము వాగ్దానము చేయబడినది. దేవుడు, క్రీస్తు, పరిశుద్ధాత్ముడు కూడా మనలో నివసించుట అసమానమైన గొప్ప దీవెనయై యున్నది. దీనికంటే గొప్ప ఘనతయేమున్నది?

10. ప్రభువు కొరకు ఈ లోకంలో జీవించటం ఒక గొప్ప ఆశీర్వాదము. “మరియు మాట చేతగాని క్రియ చేతగాని మీరేమీ చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తులు చెల్లించుచూ

సమస్తమును ఆయన పేరిట చేయుడి (కొలస్స 3:17). క్రీస్తు ఇట్లు చెప్పారు. మొదట ఆయన రాజ్యమును నీతిని వెదకుడి అప్పుడవన్నియు మీకు అనుగ్రహించబడును (మత్తయి 6:33).

11. ప్రభువు యొక్క మార్గమును గూర్చి యితరులకు బోధించే తరుణము మనకియ్యబడినది. ప్రభువు మనతో ఎల్లప్పుడూ ఉండునని మనము చదివి యున్నాము యితరులకు క్రీస్తును గూర్చి బోధిస్తూ వారిని క్రీస్తులోనికి మార్చుటలో యున్న దీవెన ఎంతో ఘనమైనది. అయితే కాదు మనము ఆయన చిత్తమును జరిగించు చుండగా, ఆయన సదాకాలము మనతో యుండునని ఎరిగి యుండుట ఎంతో గొప్ప దీవెనయై యున్నది. ఆయన ఇట్లు చెప్పారు. మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశు ద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మము ఇచ్చుచు మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి యిదిగో యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నాను (మత్తయి 28:19-20).

12. చివరిగా మనకు నిత్యజీవ కిరీటమును ప్రభువు వాగ్దానము చేశారు. ఆయన ఇట్లు చెప్పారు “జీవవృక్షమునకు హక్కు గలవారై గుమ్మముల గుండా ఆ పట్టణములోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రములను ఉదుకుకొనువారు ధన్యులు” (ప్రకటన 22:14). మరణము వరకు నమ్మకముగా యుండుము నేను నీకు జీవ కిరీటం ఇచ్చెదను (ప్రకటన 2:10).

ప్రభు తన వారిని గూర్చి చింతించడని ఎవరు చెప్పారు? క్రైస్తవ జీవితము ఆనందదాయకం కాదని ఎవరు చెప్పారు? క్రైస్తవ జీవితం

వలన కలిగే లాభం ఏమీ లేదని ఎవరు చెప్పారు? క్రైస్తవుడు నిరీక్షించడానికి ఏమీ లేదని ఎవరు చెప్పారు? క్రైస్తవ జీవితమే శ్రేష్టమైనది గొప్ప ఫలదాయకమైనది. అందువలన ఒకడు పాపము నుండి వేరై జీవిస్తాడు. అతడు ఆత్మీయంగాను ఆర్థికముగాను దీవించబడినవాడు. ఇదంతా అతడు సువార్తకు లోబడినప్పుడు ప్రారంభమగును. అదియే అతని జీవితమునకు నాంది. అనంతమైన ఆశీర్వాదములకు అదియే ప్రారంభము.

# 11. సువార్తను ప్రకటించుట

## (Preaching the Gospel)

యేసుక్రీస్తు ఇట్లు చెప్పారు: కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశు ద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచూ నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో, వాటన్నిటినీ గైకొనవలెనని వారికి బోధించుడి. యిదిగో యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నాననెను (మత్తయి 28:19-20). మరియు మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి, నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును. నమ్మని వారిని శిక్ష విధించబడును (మార్కు 16:15-16). ఈ లేఖనముల నుండి మనము దిగువ సంగతులను గ్రహించుకోగలము.

**1. వెళ్ళుడని యేసు అపొస్థలులను ఆజ్ఞాపించారు:** అపొస్థలులకు వెళ్ళుడి యని చెప్పుటయే గాక ఎక్కడికి వెళ్ళవలెనో ప్రభు చెప్పారు. వారు సర్వలోకమునకు వెళ్ళవలెనని సర్వసృష్టికి అనగా ప్రపంచ మందున్న దేశములన్నింటికీ వెళ్ళవలెనని ఆయన చెప్పారు. ఆ రోజులలో అది చాలా కష్టమైన పని. నేడు మనకున్న రవాణా సౌకర్యములు సమాచార పరికరములు వారికి ఆనాడు లేవు. అయినను అది ప్రభువు యొక్క ఆజ్ఞ. అసాధ్యమైన సంగతులు సహజముగా ఆయన కోరి యుండరు గదా.

**2. అపోస్తలులు వెళ్లి సువార్త ప్రకటించాలని యేసు ఆజ్ఞా పించారు:**

ప్రకటించమని ఆజ్ఞాపించినప్పుడు వారేమీ ప్రకటించాలో కూడా ప్రభువు వారికి తెలియజేశారు. వారు సువార్తను ప్రకటించాలని ఆయన చెప్పారు. దానిని అపార్థం చేసుకొనకుండా "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును. నమ్మని వానికి శిక్ష విధించబడునని" ఆయన వారికి చెప్పారు.

**3. ఆయన ఆజ్ఞలకు విధేయత చూపు వారికి బాప్తిస్మము ఇయ్యవలెనని యేసు చెప్పారు:** మొదటిగా లోకమంతటికి సువార్త ప్రకటించే బాధ్యతను దేవుడు అపొస్తలులకప్పగించారు. అందరికీ సువార్త అందించే బాధ్యత వారికీయబడినది. సువార్త ప్రకటించిన తరువాత దానికి లోబడే వారు ఉంటారు. అట్టివారికి వారు బాప్తిస్మమీయవలెను. ఆ బాప్తిస్మమిచ్చే విధానమును కూడా ఆయన వారికి తెలియజేశారు. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారు బాప్తిస్మమీయవలెనని ఆయన చెప్పారు. మరల ఈ విషయంలో ఎవ్వరు అపార్థం చేసుకొనకూడదని ప్రభువు తలంచారు.

**4. సువార్తకు లోబడి బాప్తిస్మము పొందిన వారికి బోధించుచూ ఉండాలని క్రీస్తు ఆజ్ఞాపించారు:** సువార్త అందరికీ బోధింపబడాలని బోధింపబడిన వారికి బాప్తిస్మమియ్యాలని తదుపరి వారికి ఆయన ఆజ్ఞాపించిన వన్నియు బోధింపబడాలని ప్రభువు కోరారు. (మత్తయి 28:20). సువార్త యొక్క ప్రాథమిక సూత్రములకు లోబడి క్రైస్తవులైన వారు ఆత్మీయముగా నీరసించి పోకుండునట్లు వారికి ఇంకా బోధించుచుయుండాలని క్రైస్తవ జీవన విధానమును వారికి తెలియజేయుచు ఉండాలని ప్రభువు కోరారు. ఈ రీతిగా వారి యొక్క ప్రస్తుత క్షేమమే గాక నిత్యక్షేమము నిమిత్తము ప్రభు ఆలోచించి యున్నారు. బాప్తిస్మము పొందిన వారు నమ్మకమైన క్రైస్తవ జీవితము జీవించునట్లు

సిద్ధపడాలని ప్రభువు కోరియున్నారు అదనపు బోధ ద్వారా యిది సాధ్యమగును.

ఇంతకుముందు చెప్పుకొనిన ఆజ్ఞ గొప్ప ఆజ్ఞయని పిలువ బడుచున్నది. ఆ యాజ్ఞ సర్వలోకములో ఉన్న సర్వమానవాళికి వర్తిస్తాది గనుక అది గొప్ప ఆజ్ఞ అనబడినది. ఈ గొప్ప ఏలాగు అమలు పరచబడాలని దేవుడు కోరియున్నారో తెలుసుకుందాము .ఆపొ.కా. 1:8లో చూచిన ప్రభువు అపోస్తలులకు అనుగ్రహించిన భౌగోళిక విధానాన్ని మనము తెలుసుకొనవచ్చును. ఆయన అపొస్తలులకిట్లు చెప్పారు. "అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తి నొందెదరును. గనుక మీరు యెరూషలేము లోను యూదయ సమరయ దేశములంయంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను" (అపోకా 1:8). అపోస్తులుల కార్యముల గ్రంథమును మనము చదువుచుండగా సరిగ్గా అదే క్రమంలో అపోస్తులులు సువార్త చాటినట్లు మనము చూడగలము. ఇంకా జాగ్రత్తగా గమనించుదము.

1. మొదట యెరుషలేములో సువార్త ప్రకటింపబడవలెను. అపో.కా 1,2 అధ్యాయములు చూచిన యెడల దిగువ సంగతులను గమనించగలము: అపొస్తలులు యెరుషలేములో ఉన్నారు. పెంతెకోస్తు పండుగ దినము వచ్చినది. ఆకాశము క్రింద నున్నయన్ని జనాంగములలో ఉన్న భక్తిగల యూదులు పస్కా పెంతెకోస్తును ఆచరించుటకు ఆ పట్టణములో కూడియుండిరి. అపోస్తులులుపై పరిశుద్ధాత్ముడు కుమ్మరింపబడెను. తత్ ఫలితంగా అక్కడ కూడియున్న జనాంగముల భాషలో అపోస్థలుల సువార్త బోధించుటకు మొదలిడిరి. సువార్త వినిన వారు ఇంచుమించు 3000 మంది బాప్తిస్మము పొందిరి. క్రీస్తు

సంఘముతో చేర్చబడిరి. ఆ క్షణం నుండి సువార్త ప్రకటన వ్యాప్తి చెందుతూ ఉండెను. అన్ని జనాంగముల నుండి వచ్చిన వారు యెరుషలేములో సువార్త విని విశ్వసించి, బాప్తిస్మము పొందిన తరువాత వారు తమ తమ స్వదేశములకు తిరిగి వెళ్లి అక్కడ వారు సువార్త బోధింపసాగిరి. యిది దేవుని యొక్క ప్రణాళికయే. ఉదాహరణకు రోమా నుండి వచ్చిన ప్రవాసులు అక్కడ ఉండిరి తరువాత రోమాలో సంఘం ఉన్నట్లు మనము గమనించగలము. పౌలు అక్కడకు వెళ్లకముందే రోమాలో క్రీస్తు సంఘం ఉండెను. పౌలుగాని అపోస్తలులలో ఎవడైనా గాని రోమా వెళ్లి సువార్త చాటి సంఘమును స్థాపించినట్లు లేఖనములలో ఎక్కడా లేదు గనుక దీని వివరణ ఏమిటి? పెంతెకోస్తు నాడు యెరుషలేములో ఉన్న రోమా నుండి వచ్చిన వారు తిరిగి వెళ్లి అక్కడ క్రీస్తు సంఘమును స్థాపించారు.

2. యూదయదేశంలో సువార్త బోధింపబడాలి. యెరుషలేము చుట్టూ ఉన్న ప్రాంతమే యూదయ. గనుక ఆ పట్టణం చుట్టూ ఉన్న వారికి సువార్త ప్రకటించుటలో ఏ విధమైన సమస్య లేదు. గనుక సువార్త మొదట యెరూషలేములోను యూదయ పాంతములలోను బోధింపబడెను. తరువాత స్తెఫను హతసాక్షిగా మరణించుటను గూర్చి మనం చదువుతాము. ఆ కాలమందు యెరుషలేము లోని సంఘమునకు గొప్ప హింస కలిగినందున అపొస్తలులు తప్ప అందరూ యూదయ సమారయ దేశముల యందు చెదరిపోయిరి (అపో.కా. 8:1). కాబట్టి చెదిరిపోయిన వారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి (అపొ.కా. 8:4). ఈ రీతిగా యూదయలో సువార్త చాటబడెను.

3. తరువాత సువార్త సమరయ ప్రాంతములలో బోధింప బడవలసి ఉన్నది. "అప్పుడు సమరయ పట్టణము వరకును ఫిలిప్పు వెళ్లి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. జన సమూహములు విని ఫిలిప్పు చేసిన

సూచన క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలు యందు ఏక మనసుతో లక్ష్యముంచగా (అపొ.కా. 8:5-6). అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 8:12) .తరువాత అపొస్తులు పేతురు యోహానుల వారికి వారిని దర్శించినప్పుడు వారు సాక్ష్యమిచ్చుచూ ప్రభువు వాక్యము బోధించి యెరుషలేమునకు తిరిగి వెళ్ళుచు సమరయుల అనే గ్రామములలో సువార్త ప్రకటించుచు వచ్చిరి. (అపొక 8:25). ప్రభు యొక్క ప్రణాళిక ప్రకారము సమరయులు సువార్తను వినిరి.

4. చివరిగా భూదిగంతముల వరకు సువార్త ప్రకటింపబడాలి. మొదట శతాబ్దములోనే లోకమంతయు సువార్త ప్రకటింపబడినది. “పునాది మీద కట్టబడిన వారై స్థిరముగా వుండి మీరు విన్నట్టియు ఆకాశము క్రింద ఉన్న సర్వ సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్త వలన కలుగు నిరీక్షణ నుండి తిరిగి తొలగిపోక విశ్వాసమందు నిలిచి యుండిన యెడల యిది మీకు కలుగును. పౌలు అను నేను ఆ సువార్తకు పరిచారకుడైతిని యని పౌలు చెప్పెను (కొలస్స 1:23). గనుక దేవుని ప్రణాళిక ప్రకారము లోకమంతటా సంఘము స్థాపింపబడిన 31 సంవత్సరములలోనే సువార్త ప్రకటింపబడెను.

మనమేమి చేయాలని ప్రభువు కోరుచున్నారు? మనమును అట్లే చేయవలెనని కోరుచున్నారు. అనగా సమస్త సృష్టికి సువార్తను అందించే బాధ్యత మనము కలిగి ఉన్నాము. నేటి లోకంలో జనసంఖ్య ఎక్కువగా ఉన్నందున మన బాధ్యత మరింత హెచ్చయినది వారి కంటే మనకున్న ఆధునిక సౌకర్యములు మెండు. రవాణా సౌకర్యములు సమాచార సాధనములగు రేడియో టీవీ మొదలగునవి మనకు మెండుగాయున్నవి

గనుక మన పని సులభతరమైనది. ప్రభువు ఆ బాధ్యతను మన కప్పగించారు. అసాధ్యమైన దానిని ఆయన మనకు అప్పగించలేదు. ఈ లోకమంతయు సువార్తను వినాలి. క్రీస్తు సువార్తయే ఈ లోకమునకున్న నిరీక్షణ. ఈ లోకమును మార్చి దానికి సహాయము చేసి రక్షించేది క్రీస్తు సువార్తయే. సువార్తను కలిగియున్న మనము ఈ లోకానికంతటికి దానిని ప్రకటించే బాధ్యత  కలిగి యున్నాము.

# 12. యితర సువార్తలను ప్రకటించుట

## (Preaching other Gospels)

యేసుక్రీస్తు యొక్క సువార్తను ప్రకటించవలసిన ప్రాముఖ్యతను క్రొత్త నిబంధన బోధించుచున్నను, క్రీస్తు సువార్త గాక వేరొక సువార్తను బోధించుటను గూర్చి కూడా అది చెప్పుచున్నది. అపొ పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. "ఏలయనగా వచ్చిన వాడెవడైనను మేము ప్రకటింపని మరియొక యేసును ప్రకటించినను లేక మీరు పొందిన మరియొక ఆత్మను మీరు పొందినను మీరు అంగీకరింపని మరియొక సువార్తను మీరు అంగీకరించినను మీరు వానిని గూర్చి సహించుట యుక్తమే (2 కొరింథి 11:4). ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపొస్తలుల వేషము ధరించుకొనువారై యుండి దొంగ అపొస్తులులను మోసగాండ్రయిన పనివారునై ఉన్నారు. యిది ఆశ్చర్యము కాదు సాతాను తానే వెలుగు దూతవేషము ధరించు కొనుచున్నాడు గనుక వాని పరిచారకులకు నీతి పరిచారుకుల వేషము ధరించుకొనుట గొప్ప సంగతి కాదు. వారి క్రియల చొప్పున వారి కంతము కలుగును (2 కొరింధీ 11:13-15).

పౌలు గలతీయుల కిట్లు వ్రాసాడు : "క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి భిన్నమైన సువార్త తట్టుకు మీరంతా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగు చున్నది. అది మరియొక సువార్త కాదు గాని, క్రీస్తు సువార్తను చెరుప గోరి మిమ్మును కలవరపరచు వారు కొందరున్నారు. మేము మీకు ప్రకటించిన సువార్త గాక వేరొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను, మీకు

ప్రకటించని యెడల అతడు శాపగ్రస్తుడవు గాక. మేము యిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరలా చెప్పుచున్నాము. మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి ఎవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక" (గలతి 1:6-9). అపొస్తలు డిక్కడ చెప్పుచున్న సంగతులను గమనించుదాము:

1. గలతీయులు పవిత్రమైన క్రీస్తు సువార్తను అంగీకరించారు

2. వారు అతి త్వరలోనే వేరొక సువార్త తట్టు తిరిగిపోవుట చూచి పౌలు ఆశ్చర్యపోయాడు. అయితే అది వేరొక సువార్త కాదు గాని అది సువార్త కానే కాదు.

3. వారిలో కొంతమంది క్రీస్తు సువార్తను చెరువ గోరే వారున్నారు. తద్వారా క్రీస్తు సువార్తను కలుషితము చేసి దానిని నిష్ప్రయోజనమగునట్లు చేయుచున్నారు.

4. వారు మొదట వినిన పవిత్ర క్రీస్తు సువార్తను గాక వేరొక సువార్తను తానైనను లేక పరలోకము నుండి వచ్చిన యొక్క దూత యైనను ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవుతాడని పౌలు వారికి తెలియజేశాడు. అనగా మొదట్లో ప్రకటించిన పవిత్రమైన యేసు సువార్తకు భిన్నముగా యున్న సువార్త ఏదైనాను అది సువార్త కాదు. ఏదో ఒక క్రొత్త బోధను ఎవడైనను లేక ఏదో యొక దూతయైనను ప్రకటించిన యెడల వాని పైకి దేవుని ఆశీర్వాదములు రావు సరిగదా అట్టివాడు శాపగ్రస్తుడవుతాడు.

5. పౌలు ఇచ్చిన హెచ్చరికను మరలా మరలా వారికి హెచ్చరిక చేస్తాడు. దీనిని బట్టి దేవుని ప్రణాళికలో వేరే యొక సువార్తకు చోటులేనే లేదు. వేరే సువార్తలకు చోటు లేదు సరిగదా దేవుని సువార్తకు భిన్నమైన

సువార్తను బోధించడం చాలా ప్రమాదకరము. అట్లు చేయు వారి మీద శాపవచనము పలుకబడియున్నది. ఎందువలన? వేరొక సువార్తను బోధించే హక్కును దేవుడు ఏ మానవునికియ్యలేదు. క్రీస్తు సువార్తకు భిన్నమైన దానిని బోధించుట యనగా దేవుని వాక్యమును విసర్జించుటయే.

ఏది ఏమైనను నేడు భిన్నమైన బోధలనేకములున్నాయి. రకరకాల రక్షణ ప్రణాళికలు, పరస్పర విరుద్ధ బోధలు సిద్ధాంతములు మొదలగున్నవి, నేడు ప్రకటింపబడుచున్నాయి. వీటిలో ఏది నిజమైన సువార్త? సరియైన సువార్తనే మనం కలిగి ఉన్నామని మనకెట్లు తెలియును? దిగువ సలహాలను దయచేసి గమనించుము.

1. సువార్తను గూర్చిన సత్యమును తెలుసుకొనుటకు బైబిలు నొద్దకు రమ్ము. దేవుని గ్రంథమైన బైబిలు సర్వ సత్యమునకు మూలము. సువార్తను గూర్చిన సత్యమునకు ఆధారము అంతా బైబిలు మాత్రమే. బైబిలులో సువార్త వాస్తవములను గూర్చి (1 కొరింథి 15:1-4) ఆజ్ఞలను గూర్చి (మార్కు 16:16; అపొ.కా. 2:38) చదువగలము. నీ అనుమానములు సందేహములు అపార్థములు ప్రశ్నలన్నింటికీ జవాబు దేవుని వాక్యము లోనే నీకు దొరుకును.

2. లేఖనములలో చెప్పబడిన రక్షణ ప్రణాళికకు భిన్నమైన బోధ ఏదైనా దానిని వెంటనే తిరస్కరించుము. ఈ విషయంలో తన సొంత అభిప్రాయములను తలంపులను ప్రవేశ పెట్టుటకు మానవునికి ఏ విధమైన అధికారమును లేదు. విజ్ఞత గలవాడెవడును దేవుని వాక్యమునకు విరుద్ధముగా బోధించడు.

3. డినామినేషన్ బోధకులు చెప్పేది బైబిల్లో ఉన్న సత్య సువార్త కాదు. సువార్తకు విధేయుడవైతే అది ఒక డినామినేషన్‌లో నిన్ను చేర్చదు.

మానవ కల్పిత నామమును అనుగ్రహింపదు. లేదా బిరుదును ధరింపజేయదు. దీనిని మనసులో ఉంచుకొనుము. సరిగదా తన సువార్తకు విధేయుడవైతే నీవు రక్షింపబడుదువు. క్రీస్తు సంఘంలో చేర్చబడుదువు, క్రైస్తవుడవగుదువు (అపొ.కా. 2:38-47; 11:26ను చదువుము).

4. విశ్వాసం ఉంచితే చాలు యని బోధించే వారిని కనిపెట్టుము. బాప్తిస్మము లేకుండా విశ్వాసం ఉంచగానే రక్షింపబడుదువు యని చెప్పే వారిని కనిపెట్టుము. యితర సువార్తలను బోధించే వారి బోధ యిది. రక్షింపబడి బాప్తిస్మము పొందవచ్చునని వారు చెబుతారు గాని "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడునని" యేసుక్రీస్తు చెప్పారు (మార్కు 16: 16).

5. నాశనమునకు నడిపించు విశాల మార్గంలో అనేకులు పయనించుచున్నారని తెలిసికొనుము. యితర సువార్తలను బోధించేవారు చాలా మంది వారిని వెంబడించుచున్నారని చెబుతారు. అయితే పెక్కుమంది వారి వెంట యున్నందున వారు రైటు కాదని గ్రహించుము.

6. ఇక భిన్నమైన సువార్తలు ప్రజలను విడదీయును. వారు శాఖలను ప్రోత్సహిస్తారు. వారు బహిరంగముగా విభజనలను ప్రోత్సహిస్తారు. అయితే యేసుక్రీస్తు సువార్త ఐక్యతను ఏకత్వమును శాంతిని ప్రోత్సహిస్తాది. మొదటి కొరింథీ మొదటి అధ్యాయము ,11వ అధ్యాయము చదువుము. తరువాత యోహాను 17లో అపొస్తలులును క్రైస్తవులందరును ఏకమై ఉండాలని ప్రభువు చేసిన ప్రార్థనను చదువుము.

7. చివరిగా ఈ యితర సువార్తలు ఎవరినీ రక్షించవని గ్రహించుము. సరిగగా వాటిని బోధించు వారిని, వెంబడించు వారిని నాశనమునకు నడుపును. యేసుక్రీస్తు యొక్క పవిత్ర సువార్త మాత్రమే

రక్షించును (రోమా 1:16-17).

అసత్యాన్ని బోధించడం వలన విభజనలు మత శాఖలు ఏర్పడ్డాయి. గనుక అపో పౌలు ఇట్లు హెచ్చరించాడు: "సహోదరులారా మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలగజేయు వారిని కనిపెట్టి యుండుడని మిమ్మును బతిమాలు కొనుచున్నాను. వారిలో నుండి తొలగి పోవుడి. అట్టివారు మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపుననే దాసులు. వారు ఇంపైన మాటల వలనను ఇచ్చకముల వలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు (రోమా 16:17-18). దీనిని బట్టి అట్టి అబద్ధ బోధకులను కనిపెట్టి వారి నుండి దూరముగా ఉండాలి. "క్రీస్తు బోధ యందు నిలచి ఉండక దానిని విడిచి ముందుకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు. ఆ బోధ యందు నిలచి ఉండువాడు తండ్రిని కుమారుని అంగీకరించుచున్నాడు. ఎవడైనను ఈ బోధను తేక మీ వద్దకు వచ్చిన యెడల వానిని మీ ఇంట చేర్చుకొనవద్దు, శుభమని చెప్పవద్దు. శుభమని వానితో చెప్పువాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును" (2 యోహాను: 9-11).

క్రీస్తు ఇట్లు హెచ్చరించారు: ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములు విను ప్రతివానికి నేను సాక్షమిచ్చునది ఏమనగా ఎవడైనను వీటిలో మరి ఏదైనను కలిపిన యెడల ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్లు దేవుని వానికి కలుగజేయును. ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనా తీసివేసిన యెడల దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవ వృక్షములోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలు లేకుండా చేయును (ప్రకటన 22:18-19).

ఈ యితర సువార్తలను బోధించు వారిలో చాలామంది మంచి మనసు కలవారే గాని వారు ఘోరముగా మోసగించబడ్డారు. అయినను

వారు అసత్యమును బోధించుచున్నారు. గనుక వారు దేవుడికి జవాబు చెప్పవలసియున్నది. మరి కొంతమందేమో పచ్చి మోసగాండ్రు డబ్బు కొరకు పని చేసేవారు. ముఖ్యముగా ఏదైనా బోధిస్తారు. అట్టివారు ఆత్మల రక్షణ విషయమై చింతలేని వారు గాని తన జీవనోపాధి కొరకు పని చేయువారు. నేటి డినామినేషన్ల వారు ఐక్యతను గూర్చి ఎక్కువ మాట్లాడుచున్నారు. గాని వారింకా భేదములు కలగజేయుచునే యున్నారు. నిజముగా ఐక్యతను వారు కోరుచున్నట్లయితే వారు బైబిలు బోధించు సత్య సువార్తను బోధించాలి, సత్యమునకు లోబడి క్రీస్తు సంఘ సభ్యులు కావాలి. అప్పుడే అసలైన ఏకత్వము సాధ్యమగును!!

# 13. సువార్తకు అభ్యంతరము కలుగజేయుట

## (Hindering the Gospel)

సువార్తను బోధించువారు సువార్త వలననే జీవించవలెనని చెబుతూ పౌలు ఇంకా ఇట్లు చెప్పుచున్నాడు : “యితరులకు మీ పైన అధికారములో పాలు కలిగిన యెడల మాకు ఎక్కువ కలదు కదా? అయితే మేము ఈ అధికారమును వినియోగించుకొనుటలేదు. క్రీస్తు సువార్తకు ఏ అభ్యంతరమైనను కలగజేయకుండుటకై అన్నింటినీ సహించుచున్నాము.” (1 కొరింథీ 9:12). పౌలు సువార్తకు అభ్యంతరము కలగజేయక పోయినను అట్లు చేయుటకు అతనికి గాని మరి ఎవరికైనా గాని సాధ్యమేయని తలంచాడు. అదే సంగతి నేడును సత్యమే.

1. అబద్ధమును బోధించుచూ దాని ప్రోత్సహించువారు సువార్తకు ఎక్కువ అభ్యంతరము కలగజేయుచున్నారు. సువార్త అందరిదీ. దానిని అందరితోనూ పంచుకోవాలి. అక్కడే మనము సీన్‌లోకి వస్తాము. మన పొరుగువారందరికీ సువార్తను చాటాలని ప్రభువు ఆజ్ఞాపించారు. (మార్కు 16:15-16). దీనిని రెండు విధములుగా మనం జరిగించవచ్చును. మన నోటి ద్వారా దానిని ప్రకటించవచ్చును లేదా మన ప్రవర్తన ద్వారా కూడా దానిని ప్రకటించవచ్చును. అందరూ ఈ రెండు విధములుగా చాటాలి, కొంత అయినా చాటాలి. గాని కొందరు ఏమీ చేయరు. అంటే మనం సువార్తను యితరులకు అందించకపోతే సువార్తకు అభ్యంతరకరముగా యున్న వారమగుదుము యిది పాపము.

2. మనము సంఘ కూడికలకు హాజరుకానప్పుడు సువార్తకు అభ్యంతరకరముగా తయారగుదుము. మనము ఆరాధనలకు హాజరు కానప్పుడు ప్రభువును ఆరాధించుటలో వెనుకబడిన వారమగుటయే గాక మనకు అవసరమైన ఆత్మీయహారాన్ని కూడా పొందలేక పోవుదుము. అంతేకాదు యితరులకు సరియైన మాదిరి నెలకొల్పుటలో విఫలమగుదుము. సువార్త అవసరమైన వారికి మనము దానిని అందించుటలో విఫలులమవుదుము.

హెబ్రీ పత్రిక లేఖకుడిట్లనుచున్నాడు : "వాగ్దానము చేసిన వాడు నమ్మదగిన వాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము. కొందరు మానుకొను చున్నట్లుగా సమాజముగా కూడుట మానక ఒకనినొకడు హెచ్చరించుచు ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును ఒకానినొకడు పురిగొల్పవలెనని ఆలోచింతము. మనము సత్యమును గూర్చి అనుభవ జ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసిన యెడల పాపమునకు బలి ఇకనువుండదు గాని న్యాయపు తీర్పునకు భయంతో ఎదురుచూచుటయు విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియునికను ఉండును. (హెబ్రీ 10:23-27)

3. క్రైస్తవ జీవితంలో మనము పెరుగక యున్నప్పుడూ సువార్తకు అభ్యంతరకరముగా యుందుము. ఆత్మీయముగా మనము బలహీనులుగా ఉన్నప్పుడు ఇంకొకడు వచ్చి మనకు బోధింపవలసి వచ్చును. నిజానికి మనమే యితరులకు బోధించే స్థితిలో ఉండాలి. కాలమును బట్టి చూచితే మీరు బోధకులుగా ఉండవలసిన వారై ఉండగా దేవోక్తులలో మొదటి మూలపాఠము ఒకడు మీకు మరలా బోధింపవలసి వచ్చెను. మీరు

పాలు త్రాగివలసి నవారే కానీ బలమైన ఆహారం తినగల వారు కాదు. మరియు పాలు త్రాగు ప్రతివాడును శిశువే గనుక నీతి వాక్య విషయంలో అనుభవము లేనివాడై యున్నాడు. వయసు వచ్చిన వారు అభ్యాసము చేత మేలు కీడులను విచారించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములను కలిగి ఉన్నారు. గనుక బలమైన ఆహారము వారికే తగును. (హెబ్రీ 5:12-14).

4. మనము జీవించవలసిన రీతిగా జీవించకపోవుట వలన ప్రభువు పనికి అభ్యంతరముగా యుందుము. ఈ విషయములో దేవుని నామమునకు అవఘనత తెచ్చువారమగుదుము. లోకము మన వైపు వ్రేలు చూపించి అదే క్రైస్తవ జీవితమైతే దానిలో నాకేమీ పాలు అక్కరలేదని చెప్పును. మంచివారు తొట్రిల్లనట్లు మన ప్రవర్తన యందును, యితరులు అనుసరించుటకు ఒక చెడు మాదిరిని ఏర్పాటు చేయుదుము. మనము క్రైస్తవుడను పేరు ధరించుటయే కాదు గాని నిజ క్రైస్తవ జీవితాన్ని జీవించాలని ప్రభువు కోరుచున్నారు. మనమేమి చేసినను ఆయన నామమునకు ఘనత తేవాలని ఆయన కోరుచున్నారు. “మీరు మాట చేతకాని క్రియ చేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచు సమస్తమును ఆయన పేరిట చేయుడి” (కొలస్స 3:17). క్రీస్తు నామము నిమిత్తము మీరు నిందపాలైన యెడల మహిమా స్వరూపియైన ఆత్మ అనగా దేవుని ఆత్మ మీ మీద నిలుచున్నాడు గనుక మీరు ధన్యులు. మీలో ఎవడును నరహంతకుడుగా గాని దొంగగా గాని దుర్మార్గుడుగా గాని పరుల జోలికి పోవువాడుగా గాని బాధ అనుభవింప తగదు. ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను. తీర్పు దేవుని ఇంటి యొద్ద ఆరంభమగు

కాలము వచ్చి యున్నది. అది మన యొద్దనే ఆరంభమైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతి ఏమవును? మరియు నీతిమంతుడే రక్షింపబడుట దుర్లభమైతే భక్తిహీనుడును పాపియు ఎక్కడ నిలుతురు? కాబట్టి దేవుని చిత్త ప్రకారము బాధపడు వారు సత్ప్రవర్తన గలవారై నమ్మకమైన సృష్టికర్తకు తమ ఆత్మలను అప్పగించు కొనవలెను (1 పేతురు 4:14-19).

5. క్రైస్తవులుగా మన బాధ్యతలను విధులను విస్మరించినప్పుడు మనము దేవుని పనికి అభ్యంతరమవుము. చెడ్డవారుగా గాని అనైతికంగా గాని లేని అనేకులు క్రీస్తు సంఘ సభ్యులుగా ఉన్నారు. వారు బుద్ధిపూర్వకముగా దుష్క్రియలు ఏమీ చేయరు. వారు చాలా మంచివారని యితరులు కూడా చెప్పుదురు. అయితే వారు చేయవలసిన అనేక సంగతులలో నిర్లక్ష్యము వహింతురు. అది వారి బలహీనత. మన దైనందిన జీవితంలో యిది యదార్థమని మన మెరుగుదుము. ఆత్మీయ జీవితంలో కూడా యిది సత్యమే. అందువలననే "మీరు విను వారు మాత్రమై యుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండా వాక్య ప్రకారము ప్రవర్తించు వారునై యుండుడి"యని యాకోబు హెచ్చరించాడు. (యాకోబు 1:22). మరలా విశ్వాసము ఒక్కటి మాత్రమే చాలుననుకునేవారు యాకోబు రెండవ అధ్యాయము చదువండి మరియు యాకోబు 4:17 ను కూడా చదవండి. "కావున మనము వినిన సంగతులను విడిచి పెట్టి కొట్టుకొని పోకుండునట్లు వాటి యందు మరి విశేష జాగ్రత్త కలిగి ఉండవలెను. ఎందుకనగా దేవదూతలు ద్వారా పలుకబడిన వాక్యము స్థిరపరచబడినందున ప్రతి అతిక్రమమును అవిధేయతయు న్యాయమైన ప్రతిఫలము పొంది ఉండగా ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగూ తప్పించు కొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుట చేత ఆరంభమై దేవుడు తన చిత్తానుసారముగా సూచక

క్రియల చేతను మహత్కార్యముల చేతను నానా విధములైన అద్భుతముల చేతను, వారితో కూడా సాక్షమిచ్చుచుండగా వినిన వారి చేత మనకు దృడ పరచబడెను" (హెబ్రీ 2:1-4).

6. మన సంపాదనలో కొంత ప్రభువుకు ఇయ్యకుండినందున సువార్తకు అభ్యంతరము కలగజేయుదుము. సంఘ కార్య కలాపములకు బీదలకు అనాధలకు సహాయము చేయుటకు, సువార్త ప్రకటించుటకు సంఘము తన సభ్యులు ఇచ్చు కానుకలపై ఆధారపడును. అయితే మనం కానుక లీయలేకపోతే? సంఘము యొక్క పని ఆగిపోవునని అర్థం కాదు, ఏలయనగా మిగతా సభ్యులు ఇస్తారు. అట్టి సందర్భములలో సంఘము చేయు పని మితముగా యుండును. అందువలననే మనం ఇవ్వవలసిన రీతిగా ఇవ్వకపోతే దేవుని యొద్ద దొంగిలుచున్నామని వాక్యము చెప్పుచున్నది. మరియు ఆయనను పరిమితము చేయువారమగుదుము. మనము ఎక్కువ ఇస్తే ఆయన ఎక్కువ చేయగలరు. అందువలననే అపొ.పౌలు ఇట్లు హెచ్చరించాడు. నేను వచ్చినప్పుడు చందా పోగు చేయకుండా ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" (1 కొరింథీ 16:2). మనం ఇయ్యవలసిన రీతిగా ఇవ్వకపోతే ఎవరికో ఒకరికి సువార్త వినబడకుండా చేసిన వారమవుతాము. మన ఆత్మలు కూడా ఇందులో ఉన్నాయి గనుక యిది చాలా తీవ్రమైన సంగతి.

పై సంగతులను గమనించిన తరువాత మనము మతశాఖలను నిందించవచ్చునేమో గాని సువార్తను బోధించుటలో మనము విఫలమైనందున ఆ దోషము మన పాదముల యొద్దనే ఉండవచ్చును. పవిత్ర క్రీస్తు కొత్త నిబంధన క్రైస్తవ విస్తరణముకు డినామినేషన్లు అభ్యంతరముగా యున్నవనుట విధితమే, గాని ప్రభువు కోరుచున్నట్లు

మనము పనిచేసి ఆయన చెప్పు రీతిగా చేస్తున్న యెడల ప్రభువు చిత్తమును జరిగించుటకు మనలకు ఎవడు ఆపజాలడు. సర్వలోకానికి మనము సువార్తను అందజేయగలము. గాని తరచూ మన బలహీనతలు వైఫల్యాలు కుంటుపడిన విశ్వాసము మన పాపములు మొదలగునవి సువార్తకు అభ్యంతరకరమగును.

గట్టి విశ్వాసము ప్రేమ ఆసక్తి ధైర్యము స్థిర నిశ్చయత కలిగి యుండునట్లు దేవుడు మనకు సహాయము చేయును గాక! మనం సువార్తను చాటువారుగానైనా యుంటాము. లేదా దానికి అభ్యంతరము గానైనా యుందుము. సువార్త వ్యాప్తికి సాధనములుగా మన మందరము ఉందుము గాక.

*This book translated from*
*English to Telugu by*
***Joshua Gootam***
*December 2022*

*Copies can be had from*

**SATYAVANI - CHURCH OF CHRIST**
**P.O.Box : 80**
**KAKINADA - 533 001**
**A.P., India**